# నన్ను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటా



16లో.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 7, జూన్, 2023 16 పేజీలు


# అకినేపల్లి మల్లారమా.. కబ్జాదారుల వరమా?





2 లో

భూ ప్రక్షాళనలో భూ కుంభకోణానికి తెరలేపిన గిరిజనేతరుడు

52/54 సర్వే నెంబర్‌లో అక్రమంగా పాగా వేసిన ఎర్రజెండా నేత

అక్రమ సక్రమాలకు ఆధ్యుడు సాంబశివుడేనా.?

డిజిటలైజేషన్ మాయాజాలంలో అంటికి ముట్టింది ఎంత..?

ములుగు జిల్లా క్రైమ్, ప్రభాతవార్త:

గిరిజన ప్రాంత ప్రయోజనాలను పరిరక్షించేందుకు, గిరిజన ప్రాంత భూములను అన్యక్రాంతం కాకుండా చూడటానికి పార్లమెంట్ బలమైన 1/70 చట్టాన్ని తెచ్చింది. కానీ కొంతమంది స్వార్థ పరులైన అధికారులు ఆ చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. మంగపేట మండలం అకినేపల్లి మల్లారం రెవెన్యూ గ్రామంలో కోట్ల విలువైన ప్రభుత్వ భూమి చేతులు మారినట్లు తెలుస్తోంది. రెవెన్యూ అధికారులు ముడుపుల మత్తులో 1/70 చట్టానికి తూట్లు పొడిచారు.


అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతోముందుకు సాగుతున్న వార్త 27వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక

శుభాకాంక్షలు

మహబూబాబాద్ మున్సిపాలిటీ



అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 27వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక

శుభాకాంక్షలు

గార్ల మండల పంచాయతీ కార్యదర్శులు

మహబూబాబాద్ జిల్లా


## పారిశ్రామిక ప్రగతిలో జనగామ

# జిల్లా బ్రాండ్‌గా నిలపాలి



16లో..

జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : పరిశ్రమల స్థాపనకు జనగామ జిల్లా అనుకూలమైన ప్రదేశమని, పారిశ్రామిక ప్రగతిలో జనగామ జిల్లాబ్రాండ్‌గా నిలపాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ అధ్యక్షతన భ్రమరాంబ గార్డెన్‌లో జరిగింది.


వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కొత్తగూడ మండల సర్పంచ్‌లు

| | | | |
|---|---|---|---|
| మల్లెల రణధీర్<br>కొత్తగూడ సర్పంచ్ | వజ్జ వెంకటలక్ష్మి సురేందర్<br>వేలు బెల్లి సర్పంచ్ | ఇర్ప రాజేశ్వర్<br>గోవింధాపురం సర్పంచ్ | అజ్మీర మంగమ్మ రవి<br>పొగుళ్లపల్లి సర్పంచ్ |
| బంగారి భారతి,కిషన్ రావు<br>మొండ్రాయిగూడెం సర్పంచ్ | గుగులోతు రజిత,సూర్య<br>కొత్తపల్లి సర్పంచ్ | జాటోత్ ఫుల్ సింగ్<br>చెరువు ముందు తండా సర్పంచ్ | కల్తి నర్సయ్య<br>కార్లాయి సర్పంచ్ |
| పూనెం సాయమ్మ<br>గోపాలపురం సర్పంచ్ | ఇరుప నర్సమ్మ సంపత్<br>తాటివారివేంపల్లి సర్పంచ్ | సనప విజయ్<br>ఎద్దులపల్లి సర్పంచ్ | ఈసం స్వామి<br>రాంపూర్ సర్పంచ్ |
| లావణ్య రాజు<br>పెగడపల్లి సర్పంచ్ | ధనసరి జయమ్మ పాపయ్య<br>ఓటాయి సర్పంచ్ | బానోతు రమేష్ రాథోడ్<br>రేన్యా తండా సర్పంచ్ | ఈసం కాంతమ్మ,స్వామి<br>బత్తులపల్లి సర్పంచ్ |
| అజ్మీరా రజితరమేష్<br>గుంజేడు సర్పంచ్ | బానోత్ సుగుణకిషన్<br>రామన్నగూడెం సర్పంచ్ | కల్తీ రమ,వెంకన్న<br>ముష్మి సర్పంచ్ | సనుప నరేష్<br>దుర్గారం సర్పంచ్ |
| కొట్టెం సావిత్రి,వజ్జయ్య<br>కోనాపురం సర్పంచ్ | పుల్సం సరోజ<br>సాదిరెడ్డిపల్లి సర్పంచ్ | పుల్సం నారాయణ<br>ఎంచగూడెం సర్పంచ్ | గట్టి బాబు<br>గుండం సర్పంచ్ |


# అకినేపల్లి మల్లారమా... కబ్జాదారుల వరమా?



మంగపేట మండలంలో కొన్ని కోట్ల రూపాయల విలువైనన ప్రభుత్వ భూమి గిరిజనేతరుల చేతిలోకి వెళ్లినట్టు కొన్ని నివేదికలు చెపుతున్నాయి. భూ ప్రక్షాళన పేరుతో ఆ నాటి తహసిల్దార్ పెద్ద భూ కుంభకోణంకు తెరలేపారు. పెద్ద ఎత్తున ముడుపులు తీసుకొని రెవెన్యూ అధికారులు ఓ వర్తమాన రాజకీయ, రైతుల బాంధవ నాయకుడికి ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిని కట్టబెటారు. మంగపేట మండలంలో ఎంతో మంది గిరిజనులు తమ భూమి మార్పిడి కోసం కాళ్ళకు చెప్పులు అరిగేలా తిరిగినా కానీ అధికారులు పట్టించుకోకపోవడం కదు శోచనీయం.

### అకినేపల్లి మల్లారమా.. కబ్జాల నిలయమా..!

అకినేపల్లి మల్లారం రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్ 52/54 లోని భూమి 1979 వరకు ప్రభుత్వ భూమిగా ఉన్నట్టు రెవెన్యూ రికార్డు తెలుపుతోంది. 1980లో గిరిజనేతరుడు అయిన మహబూబ్ ఖాన్ ఆ ప్రభుత్వ భూమిని కబ్జా చేయడం జరిగింది. గిరిజనేతరుడు అయిన మహబూబ్ ఖాన్ 2009 వరకు కబ్జాలో ఉన్నట్టు తెలుస్తోంది. ఇదే భూమిని అప్పటి రెవెన్యూ అధికారి గిరిజనేతరాలు అయిన సూడి అనితమ్మకు పట్టా చేసినట్టు స్పష్టం అవుతోంది. అక్రమ పట్టా పొందిన వ్యవహారంలో లోతుగా తరచి చూస్తే స్థానికేతురాలైన సూడి అనితమ్మకు పట్టా చేసిన విధానంలో భూమి పొందిన పద్ధతి అనువంశికంగా ఉంది. కానీ మహబూబ్ ఖాన్ కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు సూడి అనితమ్మకు కట్టబెట్టడంలోనే అక్రమ పట్టాగుట్టు రట్టు అయ్యింది. ఈ అక్రమ భూ వ్యవహారం వెనుక కీలక పదవిలో ఉన్న ఓ వర్తమాన రాజకీయ నాయకుడు ఉన్నట్లు ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. గిరిజన ప్రాంత భూ నిరోధక చట్టాన్ని రెవెన్యూ అధికారులు భూ స్థాపితం చేస్తూ వ్యక్తిగతంగా లబ్ది పొందుతున్నారు.



### 1/70 చట్టానికి తూట్లు పొడిచిన రెవెన్యూ అధికారులు

మంగపేట మండలం అకినేపల్లి మల్లారము రెవెన్యూ గ్రామంలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయ్యింది. సుమారు రూ.1కోటిన్నర విలువగల ప్రభుత్వ భూమి అక్రమార్గాన ఓ ఎర్రజెండా పార్టీ నేత భార్య అయిన సూడి అనితమ్మ చేతుల్లోకి పోయింది. ఇదంతా రెవెన్యూ అధికారుల అండదండలతోనే జరిగిందని, ఓ ఆదివాసి సంఘ రాష్ట్ర అధ్యక్షులు 52/54 సర్వే నెంబర్‌కి సంబంధించిన పూర్తి ఆధారాలతో ఈ ఆరోపణలు చేశారు. ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తిపడి అక్రమంగా ఓ గిరిజనేతరుడికి కట్టబెట్టి ఏజెన్సీ చట్టాలను కాలరాస్తున్నారు. ఇంతటితో ఈ అక్రమ వ్యవహారం ఆగలేదు. వక్రమార్గాన అక్రమంగా సాంబశివుడు చెంతకు ప్రభుత్వ భూమి చేరిన కథ అనేక మలుపులు తిరిగిన వైనం పై ములుగు జిల్లా క్రైమ్ రిపోర్టర్ అందిస్తున్న ప్రత్యేక కథనం రేపటి సంచికలో...

## కన్నుల పండువగా రామయ్య కళ్యాణం



**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## కార్యకర్తలే శ్రీరామరక్ష

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 6ః**
కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని, భవిష్య త్తు బీఆర్ఎస్‌దే అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతా రావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు కిన్నెర కళ్యాణ మండపంలో జరిగిన సమితి సింగారం గ్రామపంచాయతీ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్‌తోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలన్నారు. అభివృద్ధిని చూసి ఇతర పార్టీలు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాయని వాటికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యకర్తలు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కష్టపడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కత్తి రాము, రామిరెడ్డి, మాధవి, శ్రీను, వట్టం రాంబాబు, నూకారపు రమేష్, చెన్నకేశవులు, కుంట లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలకు మంగళం



**పంటల దిగుబడిపై ప్రభావం**

**ఆందోళన చెందుతున్న రైతులు**

**కరకగూడెం,భాతవార్తః**
జిల్లాలో వ్యవసాయమే ప్రధాన జీవనాధారం సాగు పై ప్రత్యేక్షంగా,పరోక్షంగా 75 శాతం మంది ఆధారపడుతున్నారు.ఇంతటి కీలకమైన వ్యవసాయం పై పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.భూసార పరీక్షలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు సాదారణంగా జిల్లాలో వరి ఎక్కువగా సాగు చేస్తున్నారు .వేరుశనగా, మొక్కజొన్న, అపరాలు చిరుధాన్యాలు తరువాతి స్థానంలో ఉంటాయి.మరోవైపు ఉద్యాన పంటలకు అవకాశాలు తక్కువే,వివిధ ప్రాంతాల్లోని వ్యవసాయ భూముల్లో సారం తక్కువగా ఉంది కొన్ని చోట్ల చౌడునేలలు కూడా ఉన్నాయి. ఈ పరిస్తితుల్లో భూసారమాధారంగా పంటలు సాగు చేస్తేనే అన్నదాతకు ఆధాయం సమకూరుతుంది.లేదంటే నష్టపోవాల్సిందే గత ఏడాదినుంచి నిధలు లేమితో భూసార పరిక్షలు నిలిపివేశారు.ఫలితంగా రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు.

**నష్టపోవాల్సిందేనా :** రైతు ప్రయోజానాలు సాగు భూముల మనుగడ కాపాడేందుకు ప్రభుత్వమే ఉచిత భూసార పరీక్షలు చేయించింది.జిల్లాలో వివిధ ఆవార వాణిజ్య ఉద్యాన పంటల సాగు చేస్తున్నారు ఏటా మార్చి చివరికి పంటలన్ని చేతికి వస్తాయి.ఏప్రిల్,మే నెలల్లోనే భూములు ఖాళీగా ఉంటాయి,ఆ సమయంలోనే భూసార పరిక్షలు చేసేవారు.రైతుల పొలాల నుంచి వ్యవసాయ అధికారులు మట్టి నమూనాలు సేకరించి కొత్తగూడెం పరిశోధన కేంద్రానికి పంపించే వారు.వాటిని పరిక్షించి భూమి సారం ఏమేరకు ఉంది సారం పెంచేందుకు ఎలాంటి ఎరువులు వాడలి. ఏఏ పంటలు సాగు చేయవచ్చని విరాలతో రైతులకు ప్రత్యేక కార్డులు ఇచ్చేవారు.కాని జిల్లాలో రెండేళ్ల నుంచి ఈ ప్రక్రియ నిలిచి పోయింది.నిధుల లేమి కారణంగా ప్రభుత్వం దీని ఊసెత్తడం లేదు.ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌మరోనెలరోజులలో ప్రారంభం కానుంది.సాగుకు రైతలు సిద్ధం మవుతున్నారు.భూసారం గురించి తెలియక పోవడంతో ఎలాంటి పంటలు వేయాలి ఏఏ ఎరువులు వాడాలి అన్న సందేశాలు వ్యక్తం చేస్తున్నారు.భూములు మనుగడకోసం రైతులే స్వంతంగా భూసార పరిక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వాడితే దిగుబడులు బాగా వస్తాయని చెబుతున్నారు.కానీ చాలా మంది రైతులు ఎరువుల వ్యాపారుల సలహాలతో సాగు చేస్తున్నారు.దీంతో దిగుబడి తగ్గి నష్టపోతున్నారు.ఈ నేపద్యంలో ప్రభుత్వమే స్పందించి భూసార పరీక్షలు చేయాలని రైతులు కోరుతున్నారు.

**నిధుల కొరత :** కేంద్ర ప్రభుత్వ నిధులతో భూసార పరీక్ష కేంద్రాలు రైతులకు సేవలందిస్తున్నాయి.జిల్లాలో కొత్తగూడెం వద్ద భూసార పరీక్ష కేంద్రం ఉంది వాటి ద్వారా ఏటా కనీసం 30 వేల నమూనాలు సేకరించి పరీక్షించే వీలుంది కేంద్రం నుంచి నిధులు నిలిచి పోవడంతో నమూనాల పరీక్షలు అటకెక్కాయి.కనీసం సంచార ప్రయేగశాల వాహన నిర్వాహణకు నిధులు లేక పోవటం గమనార్హం ఇప్పటి వరకు ఒక్క నమూనాకూడా అధికారులు సేకరించ లేదు.ప్రస్తుతం ఈ సిబ్బంది రైతుభరోసా కేంద్రాల్లో విధులు నిర్వర్తిస్తున్న గ్రామ సచివాలయం ఉద్యోగులకు శిక్షణ ఇస్తున్నారు..

**దిగుబడి తగ్గుతోంది.**
**రైతు బైరిశెట్టి చిరంజీవి కరకగూడెం.**

నాకు 3ఎకరాల భూమి ఉంది.ఏటా నీరు మట్టి నమూనాలు అధికారులు తీసుకొని పరీక్షించి వాటి పత్రాలు చేతికిచ్చే వారు. నేలలో సారం ఎంత ఉంది.ఏపంట వేస్తే ఎంత దిగు బడి వస్తుంది. ఎరువులు ఎంత మేర వేయాలని అంశాన్ని వివరించే వారు.కానీ గత ఏడాది నుంచి నమూనాల సేకరణ నిలిచి పోయింది.దీంతో పంట దిగుబడి తగ్గి పోయింది.



## చేనేతను ఆదుకోవాలి



నర్సంపేట, జూన్ 6, ప్రభాతవార్త

చేనేతను నమ్ముకొని జీవిస్తున్న వారిని ఆదుకోవాలని రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు రామ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక నర్సంపేట పట్టణం యందు పట్టణ పద్మశాలి సంఘం నర్సంపేట కార్యాలయం ఆవరణంలో మండల అధ్యక్షులు కుసుమ భద్రయ్య ఏర్పాటు నియోజకవర్గ ఆరు మండలాల పద్మశాలి సంఘం ముఖ్య సమావేశం వేదికలో రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు రామశ్రీనివాస్ మాట్లాడుతూ చేనేతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పద్మశాలి కుల బాంధవులపై ఉందని గుర్తు చేస్తూ అంతరించిపోతున్న వృత్తులలో చేనేత మొదటి స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వం తగిన రాయితీలను ఇచ్చిన ప్రోత్సహించవలసిన అవసరం ఉందని వివరిస్తూ తెలంగాణ రాష్ట్రం అవతర దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రుద్రం ఓంప్రకాష్, కార్యదర్శి కూచన శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు రుద్రం ఓంప్రకాష్, కార్యదర్శి కూచన శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు పెండెం రామానంద్, నామాల సత్యనారాయణ, వరంగల్ జిల్లా అధ్యక్షులు బాల్నె శరత్‌బాబు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య, బాసాని చంద్రప్రకాష్, శ్రీరాముల శంకరయ్య, గడ్డం రాజేందర్, వీరస్వామి, ఈగ సత్యనారాయణ, శ్రీరాముల కోటేశ్వర్, వెల్దండి స్వరూప, కులబాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చెరువు పండుగను విజయవంతం చేయాలి



నల్లబెల్లి, జూన్ 6, ప్రభాతవార్త

గురువారం జరిగే చెరువు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పేర్కొన్నారు. మండలంలోని రంగాయచెరువు వద్ద జరిగే చెరువు పండుగ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ ఈనెల 8న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వారోత్సవాల్లో భాగంగా జరిగే చెరువు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదేవిధంగా ప్రతి గ్రామంలో ఉన్న చెరువుల వద్ద పంచాయతీ కార్యదర్శులు ఈ పండుగ కార్యక్రమం కోసం సంసిద్ధం చేయాలని ఆయన పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రజలను చెరువు పండుగ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా చూడాలన్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి శాంత, కంప్యూటర్ ఆపరేటర్ మణి, మల్టీ పర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేతకాని కులాన్ని ప్రభుత్వం గుర్తించాలి



నర్సంపేట, జూన్ 6, ప్రభాతవార్త

ఆర్థికంగా వెనుకబడి ఉన్న నేతకాని కులాన్ని ప్రభుత్వం గుర్తించి అన్ని విధాలుగా ఆదుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ కోరారు. నర్సంపేట పట్టణం యందు అంబేద్కర్ విగ్రహ కూడలియందు నేతకాని మన్‌హార్ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ఆదేశాల మేరకు నర్సంపేట డివిజన్ అధ్యక్షులు జనగాం లక్ష్మణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి రెడ్డి పంక్షన్‌హాల్ వరకు ద్విచక్ర వాహన ర్యాలీగా బయలుదేరి వేదిక యందు నేతకాని సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో జీవనం సాగిస్తున్న నేతకాని కుటుంబీకులకు సాగు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, నేతకానిలందరికి వందకు వంద శాతం దళితబంధు స్కీమ్ వర్తింపచేయాలని, 170 చట్టం గుర్తింపుగా అమలు చేయాలని, హైదరాబాద్‌లో నేతకానిల గౌరవ భవనం, వెంటనే ప్రభుత్వం ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోకూరి చిన్న రాజన్న, జనగాం లక్ష్మణ్, దుర్గం రామ్మోహన్, జనగాం రామారావు, దుర్గం వెంకటేష్, దుర్గం ముత్తయ్య, సల్లూరి రాకేష్, జాడి మధుకుమార్, సల్లూరి సునీల్, దుర్గం మల్లయ్య, జాడి సారన్న, కుమ్మరి శంకరయ్య, తదితరులు హాజరై ప్రభుత్వాన్ని కోరారు.

## రాజేషుని దర్శనానికి పోటెత్తిన భక్తజనం

- కోరిన కోర్కెలు తీర్చే నల్లబెల్లి రాజన్న



నల్లబెల్లి, జూన్ 5, ప్రభాతవార్త

గత నెల 25న నల్లబెల్లి మండల కేంద్రంలోని హంపి పీఠాధిపతి విద్యాభారతి చేతుల మీదుగా ప్రతిష్ట కాబడిన శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవాలయంలోని సకల దేవత విగ్రహాలతో అంగరంగ వైభవంగా దేవతామూర్తులు కొలువు తీరారు. ప్రతిష్ట అయిన రోజు నుండి నేటి వరకు దిన దిన ప్రవర్ధమానంగా భక్తుల తాకిడి ఎక్కువ అవుతుండటంతో దేవాలయ ప్రధాన రాజపోషకులు సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం దేవాలయంలోని భక్తులు, వేకువ జామునుండే పోటెత్తడంతో దేవాలయ ప్రాంగణం జాతరను సంతరించుకునే విధంగా శోభాయమానంగా కనపడటం అందరిని ఆనందంతో నింపింది. ఇటీవల కొంత మంది భక్తులు కులమతాలకు అతీతంగా ఆ రాజేషున్ని దర్శనం చేసుకోవడంతో పాటు ప్రతిష్ఠించిన నాటి నుండి నేటి వరకు దేవాలయంలో దర్శనం చేసుకున్న భక్తులకు కోరుకున్న వారికి కొంగు బంగారంగా కోర్కెలు తీరుస్తున్న నల్లబెల్లి రాజన్న అని పలువురు భక్తులు పేర్కొన్నారు. మంగళవారం రాజరాజేశ్వరస్వామి దర్శనం కోసం భక్తులు పోటెత్తడంతో ఉదయం ఆరు గంటల నుండి 11గంటల వరకు నిర్విరామంగా స్వామివారికి దర్శనాలు అర్చనలు, ప్రసాద వితరణ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ఏదేమైనప్పటికి దిన దిన ప్రవర్ధమానంగా ఈ దేవాలయానికి వచ్చే భక్తులు రాజన్నపై నమ్మకంతో రోజు రోజుకు పెరుగుతున్నారు.

## నేరాలు-దారుణాలు



## బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలి



దుగ్గొండి, జూన్ 6, ప్రభాతవార్త

బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని స్థానిక సర్పంచ్ ఒడేటి తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని తొగర్రాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిమానేసిన పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య మధ్యాహ్న భోజనం రవాణా సౌకర్యం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి పాఠశాలలను, విద్యార్థుల తల్లిదండ్రులు కాపాడుకోవాలన్నారు. అనంతరం 14 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలలో సీట్లు సాధించారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే నాణ్యమైన విద్యను అందిస్తారన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ధీటుగా పనిచేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరచారి, ఉపాధ్యాయులు సారయ్య, శ్రీనివాస్, రఘు, సుశీల, కౌర్, రమాదేవి, ఈర్ల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని మైసంపల్లి గ్రామంలో దుగ్గొండి హైస్కూల్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం మైసంపల్లి పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే నాణ్యమైన విద్యను ఎల్‌ఈడి టీవీల ద్వారా విద్యార్థులకు బోధన ఉంటుందన్నారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రావుల దేవేందర్, మహేష్, ఇంద్రసేనారెడ్డి, కైలాసం, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## మేర సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక



దుగ్గొండి, జూన్ 6, ప్రభాతవార్త

మేర సంఘం నూతన మండల అధ్యక్షుడిగా నన్న రవిని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామంలో మంగళవారం మేర సంఘం సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా నన్న రాజు, కోశాధికారి కీర్తి బిక్షపతి, ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి కుమారస్వామి, అడువ సాంబయ్య, కీర్తి రాజు, బీరం రాజు, రామగిరి రాజేందర్, కార్యదర్శులుగా బోలుకొండ సంతోష్, కొడిశెట్టి గణేష్, రామగిరి వీరస్వామి, రామగిరి కృష్ణంరాజు, గట్ల రాజు, నిర్వాహక కార్యదర్శులుగా పొడిశెట్టి శ్రీనివాస్, అడువ రాజేందర్, రామగిరి విజయ్‌కుమార్, నన్న నరేష్, అడువ రాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేరసంఘం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. మేర కులస్తులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. మేర కులస్తులకు వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగం కల్పించేవిధంగా చేయాలన్నారు.

## శివరామ క్షేత్ర ఆలయంలో విగ్రహాల జలధివాసం



నెక్కొండ, జూన్ 6, ప్రభాతవార్త

మండలంలోని నాగారం గ్రామంలోని శివరామ క్షేత్రాల ఆలయంలో వరంగల్ జిల్లా జడ్జి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సమక్షంలో గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు ఘనంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం గణపతి పూజలతో ప్రారంభించి మంగళవారం రోజున శివరామ క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు చేస్తూ ప్రతి కూడళ్లలో ఆపుతూ ప్రతి ఇంటి నుండి ఆడపడుచులు రాగిపాత్రల్లో నీరు తీసుకొని విగ్రహాలకు నీళ్లుపోసి కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జల్లె సుదర్శన్, ఉపసర్పంచ్ అటికె సుభద్ర, బీరస్వామి, శీలం వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి
- బడిబాటలో విద్యార్థుల సంఖ్య పెంచాలి
- ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు వివరించాలి
- మండల విద్యాదికారి అంబటి వేణుకుమార్



చొప్పదండి ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు అందిస్తున్నారని తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ బాధ్యతయుతంగా పాల్గొని విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను ఉపాధ్యాయులు క్షేత్ర స్థాయిలో సందర్శించి తల్లిదండ్రులకు వివరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రతిరోజు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని సిసిఇ పద్ధతిలో విద్యబోధన చేస్తూ విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. ఉచిత పుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులను విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వేలకు వేలు తల్లిదండ్రులు ఖర్చుపెట్టుకుని కార్పోరేట్ మోజులో పడవద్దని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు విజ్ఞాతతో ఆలోచించి ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లల్ని చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. పదవ తరగతి వార్షిక ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని తెలిపారు. బడిబాటలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని కోరారు.




## శ్రీధర్‌బాబుకు మొరపెట్టుకున్న పంచాయతీ కార్మికులు

కాటారం, జూన్ 6, ప్రభాతవార్త



కాటారం గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు సమస్యలపై మొరపెట్టుకున్నారు. గత కొన్ని నెలలుగా నెలసరి వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విన్నవించుకున్నారు. ఈవిషయమైన స్పందించిన శ్రీధర్‌బాబు సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించి వెంటనే వేతనాలు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారి వెంట ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటస్వామి, చీమల రాజు, పోలాడి సాగర్ రావు తదితరులు ఉన్నారు.

## అన్నారం సర్పంచ్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

పర్వతగిరి, జూన్ 6, ప్రభాతవార్త



అన్నారం సర్పంచ్‌పై జిల్లా కలెక్టర్ డిపివోకు పిర్యాదు చేసిన వార్డు సభ్యులు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం సర్పంచ్ మునుకుంట్ల యశోదపై జిల్లా కలెక్టర్, డిపివోకు ఫిర్యాదు చేసినట్లు వార్డు సభ్యులు మోటపోతుల సుదర్శనం, దొంతమాల మమత , గాడిపెల్లి బాగ్యమ్మ, ముంజపల్లి స్వప్న తెలిపారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న జీపి భవన నిర్మాణం నాణ్యత లోపంతో నిర్మిస్తున్నారని ఆరోపించారు. జిపి పరిధిలో పైపులైన్ల లీకేజీలను పంచాయతీ సిబ్బందితో చేయించి 32వేల రూపాయలు తప్పుడు లెక్కలు చూపతున్నారని అన్నారు. హలాల్ గద్దె వద్ద చిన్న గదిని నిర్మించి సుమారు 80వేల ఖర్చు అయినట్లుగా డబ్బులు డ్రా చేసుకున్నాడన్నారు. స్మశాన వాటిక వద్ద బోరు వేయించి ఎక్కువ ఫీట్లు వేయించినట్లు తప్పుడు రికార్డు చేసి డబ్బులు డ్రా చేశారని ఆరోపించారు. ఇట్టివిషయమై ఉన్నతాధికారులు మండల స్థాయి అధికారులు విచారణ చేయమని ఆదేశించినప్పటికి, సర్పంచ్‌తో మిలాకతై ఇప్పటి వరకు ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ జిల్లా కలెక్టర్‌ను డీపీవోను కలవనున్నట్లు వారు తెలిపారు.

## కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడుగా మొగిలి

మొగుళ్లపల్లి, జూన్06, ప్రభాతవార్త



కాంగ్రేస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడుగా రంగాపూర్ గ్రామానికి చెందిన మేడిశెట్టి మొగిలి ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు జిల్లా అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి తెలిపారు. పార్టీ పటిష్టత కోసం పనిచేస్తున్న మొగిలిని గుర్తించి ఈ పదవిని అప్పగించటం జరిగిందని వెల్లడించారు. తమ నియామకంకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆర్థిక చేయూత

### -యువతి వివాహానికి నగదు, వధూవరులకు బట్టల పంపిణీ

కాటారం, జూన్ 6, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గుమ్మళ్లపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మేదరి కుటుంబానికి చెందిన మొలంగిరి మల్లక్క-కిష్టయ్య దంపతుల కుమార్తె వనిత వివాహం నేడు ఉదయం జరుగనుండడంతో ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆర్థిక చేయూతనివ్వడంతో పాటు వధూవరులకు బట్టలను పంపిణీ చేశారు. అదేవిధంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు గైని రమేష్, కాటారం మండల అధ్యక్షులు పాడి రాజయ్య, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీధర్, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు పాడి సరోజన, రేపాల స్వామి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, గుమ్మళ్లపల్లి, వీరాపూర్ సర్పంచ్‌లు కంకణాల లత-బక్కిరెడ్డి, వేమునూరి రమేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, కాంగ్రెస్ నాయకులు కంకణాల శ్రీనివాస్ రెడ్డి, కంకణాల రఘునందన్ రెడ్డి, గడ్డం కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ధి ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

రాయపర్తి, జూన్ 6, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ధి ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉత్సవాలు చేసే అర్హత రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు కావస్తున్న ఏ వర్గానికి బాగు చేయలేదని అన్నారు. ధరణి పేరుతో దళిత గిరిజనుల భూములను లాక్కున్నారని అన్నారు. రైతులు ఆరుకాలం కష్టం చేసి వర్షానికి తడిచి ఎండకు ఎండి ధాన్యాన్ని పండిస్తే కొనుగోలు విషయంలో జాప్యం చేయడం జరుగుతుందని రైతులకు గిట్టుబాటు ధర లేక రైతుల కళ్లల్లో నీరు కారుతున్న ప్రభుత్వం రైతు ఉత్సవాలను జరుపుకోవడం శోచనీయమన్నారు. దరణిపేరుతో దళిత గిరిజనుల భూములను లాక్కొని రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ బీసీ కార్పొరేషన్ ట్రైబల్ మైనార్టీ కార్పొరేషన్లను పూర్తిగా విస్మరించాయని అన్నారు. పేదోడికి ఒక ఇల్లు రేషన్ కార్డు ఇవ్వలేదని నిరుద్యోగ భృతి ఇవ్వలేదని అన్నారు. ఈ సమావేశంలో గుగులోతు యాకుబ్, దేదావత్ రాము, చెడుపాక నగేష్, బానోతు లక్పతి, జగన్‌లు పాల్గొన్నారు.

## వ్యాపారులకు అవగాహన సమావేశం

కాటారం, జూన్06, ప్రభాతవార్త

కాటారం మండల కేంద్రంలో మంగళవారం విత్తన, పురుగు మందుల విక్రయదారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరాజు మాట్లాడుతూ ప్రతి డీలర్ తప్పకుండా స్టాక్ రిజిష్టర్, బిల్ బుక్ సక్రమంగా నిర్వహించాలని రైతులకు విత్తనాల కొనుగోలు సమయంలో తప్పకుండా బిల్లులను అందజేయాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఘనంగా పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలు

భూపాలపల్లి, జూన్06, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పారిశ్రామిక ప్రగతి ఉత్సవం కార్యక్రమం జిల్లా కేంద్రంలోని ప్రగతి భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశంకు ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి విశేష ప్రాధాన్యత ఇస్తుందని, ఇట్టి అవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తే ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందించటం జరుగుతుందని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పడిన నుండి మీ సేవా కేంద్రాలు ప్రజలకు డిజిటల్ వ్యవస్థకు దగ్గర చేయటానికి కృషి జరుగుతుందని, ఇదే స్ఫూర్తితో ప్రజలకు ధరణి, మీ సేవలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జి శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, ఈడిఎం శ్రీకాంత్, ఎల్‌డిఎం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## చెరువు మట్టితో అధిక దిగుబడి

మల్హార్ రావు, జూన్06, ప్రభాతవార్త

చెరువులోని సారవంతమైన మట్టితో పంట అధిక దిగుబడికి ఎరువుగా ఉపయోగపడుతుందని ఎంపిడిఓ నర్సింహామూర్తి అన్నారు. మండల కేంద్రమైన తాడిచర్లలోని ఊరు చెరువులో ఎన్ఆర్ఈజీఎస్‌లో భాగంగా కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను, ఫిష్ బ్రీడింగ్ పనులను మంగళవారం పరిశీలించారు. ఫామ్ ఫౌండ్‌లో నీరు నిలువగా ఉండటం వలన భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ గిరిహరీష్, ఫీల్డ్ అసిస్టెంట్ మెడగాని రాజయ్య, మేట్స్ కిష్టయ్య, రమేష్ పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి



హన్మకొండ ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర వేడుకలలో భాగంగా హనుమకొండ జిల్లా మడికొండ పారిశ్రామిక కేంద్రం ఆవరణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన పారిశ్రామిక ప్రగతిని వివరించారు. ఐటీ రంగంలో కేసిఆర్ ఆశీర్వదంతో, మంత్రి కేటీఆర్ కృషితో సాధించిన ప్రగతి, వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మంత్రి వివరించారు.తెలంగాణ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసే దిశగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో పరిశ్రమలు,ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేసిన కృషి అద్భుత ఫలితాలను సాధించామని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ కంపెనీలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెడ్తున్నాయని అన్నారు.గూగుల్ ,అమెజన్ వంటి దిగ్గజం కంపెనీలు అమెరికా తరువాత భారీ క్యాంపెయిన్‌లను మన రాష్ట్రంలో ఏర్పాటు చేశారని అన్నారు.పరిశ్రమల ఏర్పాటుకు అనుమతుల కోసం గతంలో పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కొన్నారని,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో టిఎస్ఐపాస్ విధానాన్ని ప్రవేశ పెట్టి పరిశ్రమలో ఏర్పాటుకు అన్ని అనుమతులు ఏ ప్రభుత్వ కార్యలయానికి వెళ్లే అవసరం రాకుండా 15 రోజులలో అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, కూడా చైర్మన్ సుందర్‌రాజు, హనుమకొండ జడ్పి చైర్మన్ సుధీర్‌కుమార్, హనుమకొండ కలెక్టర్ సీక్త పట్నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, పారిశ్రామిక కేంద్రంలో పనిచేసే కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు చెల్లించాలి



హన్మకొండ ప్రభాతవార్త : మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు బిల్లులు చెల్లించాలని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏఐసిటియుసి అనుబంధ తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సమావేశం సంఘ జిల్లా అధ్యక్షుడు ధర్మల రామ్మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తోట బిక్షపతి మాట్లాడుతూ నెలల తరబడి పాఠశాలల్లో విద్యార్థులకు వంట వండి పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికులకు విద్యాశాఖ బిల్లును చెల్లించకుండా తాత్సారం చేస్తోందని, కానీ, ప్రభుత్వం కేవలం బియ్యం మాత్రమే ఇస్తూ మిగతా వంట సామాగ్రి, వంట చెరుకు, కూరగాయాలు, పప్పు, కోడి గుడ్లు మాత్రం వంట వండే మహిళలే పెట్టుబడులు పెట్టి విదాన్యర్థులకు వండి పెట్టడం వలన మహిళా కార్మికులు అప్పుల ఊబిలో చిక్కుకొని కొట్టుమిట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు నిత్యవసర సరుకులు, కోడిగుడ్ల దరలు ఆకాశాన్ని అంటుతుండటంతో మధ్యాహ్న భోజన కార్మికులపై ఆర్థిక భారం ᐟపడుతుందన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లకు ఏవిధంగా నైతే కోడిగుడ్లు సరఫరా చేస్తుందో అదే రీతిలో ప్రభుత్వ పాఠశాలలు కూడా కోడిగుడ్లను పంపిణి చేయాలని అన్నారు. వంట కార్మికులకు వెయ్యి రూపాయల నుండి 3వేలకు వేతనం పెంచి ఇస్తునట్లు స్వయంగా ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటన చేశారని కానీ అమలుకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని ఉచితంగా వంట గ్యాస్‌ను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వంట కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, కులాల వారిగా బిల్లులు ఇవ్వకుండా ఒకే మాదిరిగా, ఒకేసారి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దెల మల్లేష్, శంకర్, ఐలయ్య, రాజేందర్, గడ్డం లలిత, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంతోనే వ్యక్తికి తీవ్ర గాయాలు

పర్వతగిరి, జూన్ 6, ప్రభాతవార్త



విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంతో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రోల్లకల్లు శివారు చెరువు ముందు తండాలో లునావత్ మోహన్ అనే వ్యక్తి నడుము విరిగి తీవ్ర గాయాల య్యాయి. వ్యవసాయ విద్యుత్కు సంబంధించి రిపేర్ ఉండడంతో సంబంధిత అన్మాండ్ వర్కర్ మోహన్‌కు డబ్బులు ఇచ్చి ఎన్ని సార్లు చెప్పినా రిపేరు చేయలేదని, మీరు రిపేరు చేసుకుంటానంటే నేను ఎల్సీ తీససుకుంటానని సిబ్బంది మోహన్ చెప్పాడని బీలునాయక్, లాల్‌సింగ్, హేము, మోహన్ చెప్పారు. దీంతో లూనావత్ మోహన్ స్థంబానికి నిచ్చెన వేసుకొని రిపేరు చేస్తుండగా రెండు వైర్లకు జంపర్లు కలపబడి ఉండడం వలన కరెంటు సరఫరా వచ్చి మోహన్‌కు షాక్ కొట్టింది. ఏబీ స్విచ్ ఓపెన్ చేసిన తర్వాత కరెంటు సప్లై కావడంతో ఈ ప్రమాదం జరిగిందని రైతులు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మోహన్‌కు షాక్ కొట్టడంతో అతని నడుము విరిగి తీవ్ర గాయాల పాలయ్యాడని ప్రస్తుతం వరంగల్ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు అన్నారు. సంఘటనకు బాధ్యులైన సిబ్బందిపపై చర్యలు తీసుకొని బాధితునికి నష్టపరిహారం అందించాలని తండా రైతులు కోరుతున్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

రాయపర్తి, జూన్ 6, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని బురహాన్‌పల్లి గ్రామములోని నానుతండాలో 30లక్షల సీసీ రోడ్డు పనులు సర్పంచ్ స్థానిక సూదుల దేవేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మురహాన్‌పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి కుమార్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు బాలె యాదగిరి, తాళ్లపెల్లి రాజు, బానోతు మల్లేష్, దేవా తదితరులు పాల్గొన్నారు.






## ఐటీ రంగంలో తెలంగాణ దేశానికే ఐకాన్

-మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

హన్మకొండ ప్రభాతవార్త : ఐటీ,పరిశ్రమలు రంగంలో తెలంగాణ దేశానికే ఐకాన్.మన పారిశ్రామిక విధానాలు దేశానికే ఆదర్శం అని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ మంచినీటి సరఫరా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు బెంగుళూరు లాంటి నగరాలకే పరిమితమైన ఐటీ,పరిశ్రమలు ఇవ్వాళ తెలంగాణకు విస్తృతంగా వస్తున్నాయి.వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నాయి.లక్షలాది ఉద్యోగాలను ప్రైవేట్ రంగంలో కల్పిస్తున్నాయి.ఈ ఘనత సీఎం కేసీఆర్,కేటీఆర్‌లదేనని అన్నారు.సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్‌ల కృషి ఫలితంగానే రాష్ట్రానికి పట్టుబడులు వస్తున్నాయి.పరిశ్రమలు,ఐటీ రంగాన్ని జిల్లాలకు విస్తరిస్తున్న ముందు చూపు కేసీఆర్,కేటీఆర్‌లది అని అన్నారు.నిజాం నవాబు కాలంలోనే తెలంగాణకు పరిశ్రమలు ఉండేవి.వరంగల్‌లో అజాంజాహీ మిల్లు ఉండేది.కానీ ఉమ్మడి రాష్ట్ర పాలనలో అవి మూత పడ్డాయి.వాటిని తెగనమ్ముకున్నారు.కానీ సీఎం కేసీఆర్,కేటీఆర్‌ల వల్లే ఉమ్మడి వరంగల్ జిల్లాకు పలు పరిశ్రమలు వస్తున్నాయని అన్నారు.ఐటీ పార్క్‌లు ఏర్పాడ్డాయి.టెక్స్‌టైల్ పార్క్‌లు వచ్చాయి.ఇంకా రానున్నాయని ఆయన చెప్పారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా మడికొండ ఐటీ పార్క్‌లో ఘనంగా పారిశ్రామిక ప్రగతి ఉత్సవం జిరిగింది.ఈ ఉత్సవంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జ్యోతి వెలిగించి పారిశ్రామిక ఉత్సవాలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, ఎమ్మెల్యేలు రాజయ్య, అరూరి రమేష్, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

రాయపర్తి, జూన్ 6, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని రాగన్నగూడెం గ్రామ స్థానిక సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స తీసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహానాయక్ పరామర్శించారు.

## ఊరురా చెరువుల పండుగ పనుల పరిశీలన

రాయపర్తి, జూన్ 6, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని పావిస్ తండాలో ఈ నెల 8న నిర్వహించే ఊరుల చెరువుల పండుగ ఏర్పాట్లను నయాబ్ తహసీల్దార్ సూర్యనాయక్, సర్పంచ్ భూక్య భద్రునాయక్‌లు పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్, ఉపసర్పంచ్ బానోతు అనిత రమేష్, బానోతు జగన్, సుమన్, బానోతు శంకర్, బానోతు రాజు, గుగులోతు వెంకన్న, బాష తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేటలో సాగునీటి పండుగ

## -సీఎం కేసిఆర్ దీవెనతో ఎమ్మెల్యే పెద్ది కళ సాకారమైన వేళ



**నర్సంపేట, జూన్ 6, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం దశాబ్ధి ఉత్సవాలు జరుపుకుంటున్న వేళ నర్సంపేటలో సాగునీటి పండుగకు వేళ అయింది. ముఖ్యమంత్రి కేసిఆర్ దీవెనతో స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రైతులకు సాగునీరందించాలనే లక్ష్యం నెరవేరింది. రూపాయలు 336 కోట్లతో రామప్ప, పాఖాల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి రెండు పంటలకు సాగునీరందించడంలో విజయం సాధించారని చెప్పవచ్చు. అదేవిధంగా రూపాయలు రూ.225 కోట్లతో రామప్ప రంగాయ చెరువుల ప్రాజెక్టు నిర్మాణంతో నర్సంపేట ప్రాంతానికి గోదారమ్మ రాకతో రైతులు పులకిస్తున్నారు. ఎస్సారెస్పీ, డీబీఎం 38, 40, 48 కాల్వల ద్వారా నర్సంపేటలో 46336 ఎకరాలకు సాగునీరందుతుంది. వంద శాతం నర్సంపేటకు గోదావరి జలాలను రప్పించిన సందర్భంగా రేపు ఉత్సవాలను పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలో రైతులచే ర్యాలీ నిర్వహించి అనంతరం సభ జరుపనున్నారు. ప్రముఖంగా ప్రపంచంలో కెల్లా అతిపెద్ద ఎత్తిపోతల బహుళార్థక సాగునీటి ప్రాజెక్టు మూడున్నరేళ్ల రికార్డు సమయంలో పూర్తి చేసిన ఘనతను పెద్ది సుదర్శన్‌రెడ్డి దక్కించుకున్నారన్నారు. అదేవిధంగా పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం రాష్ట్ర వ్యాప్తంగా అధిక సంఖ్యలో చెక్‌డ్యామ్‌లు నిర్మించడం వల్ల భూగర్భ జలాలు విపరీతంగా పెరిగిన విషయం స్పష్టమవుతుంది. రూపాయలు 36 కోట్లతో 39 కి.మీ నీటి నిల్వ నుంచి 13 చెక్ డ్యామ్‌ల నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. పాఖాల, రంగాయ చెరువు ప్రాజెక్టు నిర్మాణంతో రెండు సంవత్సరాల నుంచి నర్సంపేటకు గోదావరి జలాలు వస్తున్నాయి. మరో ఆరు నెలల్లో పంట కాల్వలు సైతం పూర్తి చేయనున్నట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గం లోని చెక్‌డ్యామ్‌లు, త్రాగునీటి ప్రాజెక్టులు చెరువుల ద్వారా దాదాపు 126099 ఎకరాల ఆయకట్టును సిరీకరించి త్రాగునీరందిస్తున్నారు. రూపాయలు 8 కోట్లతో మాదన్నపేట మినీ ట్యాంక్ బండ్, నిర్మాణ పనులు పూర్తికావాల్సి ఉంది. రూపాయలు 66 కోట్లతో మిషన్ కాకతీయ నాలుగు దఫాల కార్యక్రమం ద్వారా 272 చెరువులు అభివృద్ధి చేసి 32887 ఎకరాల ఆయకట్టు సిరీకరణ చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో సాగునీటి కోసం తండ్లాడుతున్న రైతుల ఆవేదనను చూసి ముఖ్య మంత్రి కేసిఆర్ కృషితో నర్సంపేట నియోజక వర్గాన్ని జలమయంగా చేయడం కోసం ఎంతో కృషి చేశామని ఇందుకు అధికారులు ప్రజాప్రతి నిధులు, నియోజకవర్గ ప్రజలు అందించిన సహ కారం మరువలేనిద న్నారు. దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా నిర్వ హిస్తున్న చెరువుల పండుగ కార్యక్రమాన్ని విజ యవంతం చేయడం కోసం ప్రజలు సహకరించాలని కోరారు.




# కాంటా అయిన ధాన్యాన్ని ఎగుమతి చేసుకోని నిర్వాహకులు

## వర్షం వస్తే రైతన్న ఆగమాగం

## వెంటనే ఎగుమతి చేసుకోవాలని అన్నదాతల డిమాండ్

**నల్లబెల్లి, జూన్ 6, ప్రభాతవార్త**



అన్నదాతలు గత నెల రోజుల నుండి వారు పండించిన పంటను అమ్మకానికి సిద్ధం చేసుకొని ఉన్నప్పటికి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిర్లక్ష్యం వహించడంతో ఓ పక్క వర్షం పడుతుందో ఏమో అని రైతన్నలు బిక్కుబిక్కు మంటున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని ఆయా గ్రామాల్లో గత 15 నుండి 20 రోజుల క్రితం వరి ధాన్యాన్ని కాంటా వేసుకున్న ధాన్యం కొనుగోలు నిర్వాహకులు ఇప్పటి వరకు ఎగుమతి చేసుకోక పోవడంతో ఇందులో ఏమర్మముందో అని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క గిట్టుబాటు ధర లేక అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ఇంకో పక్క కొనుగోళ్లలో జాప్యంతో పాటు ధాన్యం ఎగుమతులు కాకపోవడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వారు వాపోతున్నారు. ఇదిలా ఉండగా గత నెల రోజుల కాలం నుండి దాదాపు వారానికి ఒకసారి గాడుపు దుమారం వడగండ్ల వానతో ప్రకృతి వైపరిత్యాలు సంబవిస్తున్నా ఏమాత్రం కొనుగోలు నిర్వాహకులు స్పందించకపోవడం బాదాకరమని రైతన్నలు పేర్కొన్నారు. ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు కనీసం పెట్టుబడి వచ్చే అవకాశం లేకపోయినప్పటికి పండించిన పంట అయినా త్వరితగతిన కొనుగోలు చేస్తే ఎంతో మంచిదని రైతన్నలు పేర్కొన్నారు. గాడుపు దుమారాల చేత తార్పలిన్ పరదాలను ధాన్యంపై అన్నదాతల కుటుంబాలు కప్పడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోయారు. ఇప్పటికైనా సంబందిత శాఖ ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలును వేగవంతం చేయడంతో పాటు త్వరితగతిన ధాన్యాన్ని రైతన్నల వద్ద నుండి ఎగుమతి చేసుకోవాలని మండలంలోని అన్ని గ్రామాల రైతులు కోరుతున్నారు.

# భూకబ్జాకు యత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**నర్సంపేట, జూన్ 6, ప్రభాతవార్త**

భూకబ్జాకు యత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నర్సంపేట బిజెపి పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్ డిమాండ్ చేశారు. పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గల సర్వే నెంబర్ 204లో గల 20 గుంటల భూమి కొంత మంది అధికార పార్టీ నాయకులు కబ్జా చేసిన విషయం గూర్చి తహసీల్దార్‌కు మెమోరాండం అందించారు. నర్సంపేట మున్సిపాలిటి పరిధిలో నంగునూరి నారాయణరావుదొర ఇతను ప్రభుత్వానికి ఇనాం భూమి గిఫ్ట్ ఇవ్వడం జరిగింది. నంగునూరి వారసులు దీనిమీద కోర్టుకు వెళ్లి కొంత భూమిని గుడిసెలు వేసుకున్న వారికి 2001లో పట్టాలు చేసి ఇచ్చినది 204 సర్వే నెంబర్‌లో 20 గుంటల భూమిని కుంచ ఎరుకల సామాజిక వర్గానికి చెందిన కొంత మంది ప్రజలు



గుడిసెలు వేసుకొని 30 సంవత్సరాల నుండి జీవనం కొనసాగించుచున్నారు. మైభూరెడ్డికి సంబంధించిన భూమిలన,ను జూనియర్ కాలేజీకి ఏకలవ్య కాలనీకి విలేకరులకు కేటాయించి పట్టాలు చేసి ఇవ్వడం జరిగింది. అప్పటి జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న వాకాటి కరుణ భూమిని పరిశీలించి ప్రభుత్వ భూమిగా ప్రకటించి తాను నిలబడి స్వయంగా గవర్నమెంట్ హద్దురాళ్లు పాతించడం జరిగింది. ఇప్పటికీ హద్దురాళ్ల పైన గవర్నమెంట్ ల్యాండ్ అని లిఖించినటువంటి గుర్తులు ఉన్నాయి. కావున ఆ యొక్క భూమికి కంచె ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేయవలసిందిగా నర్సంపేట బిజెపి పార్టీ డిమాండ్ చేయడం జరిగింది. భూకబ్జా చేయడానికి ప్రయత్నించిన వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను పరిరక్షించాలని నర్సంపేట పట్టణ బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు, కల్వచర్ల రామాంజనేయ, ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, వరంగల్ జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు దుగ్యాల సమ్మయ్య, యువమోర్చా పట్టణ అధ్యక్షులు గూడూర్ సందీప్, ద్వారకాపేట శక్తి కేంద్రం ఇంచార్జి చింతం విజయరాణి, బూత్ అధ్యక్షులు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం మండల జనరల్ సెక్రటరిగా బాషబోయిన సంజీవ ఎన్నిక



**దుగ్గొండి, జూన్ 5, ప్రభాతవార్త**

దుగ్గొండి మండల సమాచార హక్కు రక్షణ చట్టం జనరల్ సెక్రటరిగా బాషబోయిన సంజీవను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలో సమావేశం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ చెట్టబోయిన విద్యాసాగర్ ఆదేశాల మేరకు సంజీవను నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన విద్యాసాగర్, హింగోలి అశోక్‌రావు, అడ్డ సతీష్, జిల్లా కమిటీ అధ్యక్షుడు శ్రావణ్‌లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుముల నరేష్, జాలిగం పవన్‌కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేయడం ఖాయం

## - రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు బానోతు సంగులాల్

**నర్సంపేట, జూన్ 6, ప్రభాతవార్త**

నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రాబోవు ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయమని రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మాజీ రాష్ట్ర ఫుడ్ కమీషనర్ డైరెక్టర్ బానోతు సంగులాల్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం వందలాది మంది విద్యార్థులు అసువులు బాసిన తరుణంలో 1997లో మలిదశ ఉద్యమాలకు వరంగల్ జిల్లాలో శ్రీకారం చుట్టామని ప్రొఫేసర్ జయశంకర్ కాళోజి నారాయణరావు మారోజు వీరన్న గద్దర్ తదిలరులు లాంటి మేధాసంపత్తిని ఒక దగ్గరకు చేర్చి తెలంగాణ జన సభ తెలంగాణ మహాసభ పేరిట ఊరూరుకి ఉద్యమాలను వ్యాప్తి చెందించడంలో కీలక పాత్ర పోషించామని సంగులాల్ పేర్కొన్నాడు. 1997లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమం అప్పటి పీపుల్స్ వార్‌తో సంబంధం ఉందని నక్సలిజానికి సంబంధం ఉన్న వ్యక్తులను నిర్బంధించాలని మహాసభలకు సమావేశాలకు తీవ్ర ఆటంకం ఏర్పరిచే వారిని ఎన్ని ఆటంకాలు ఏర్పడిన మేదావులతో చర్చలు, మీటింగ్‌లు ఉదద్యమనే పద్యం తరదితర అంశాలను వరంగల్ జిల్లాలో అధ్యక్షుని హోదాలో పూర్తి స్థాయిలో నెరవేర్చాలని అందుకు తెలంగాణ ప్రజలు ప్రత్యేక



తెలంగాణ ఉద్యమాన్ని బలపర్చడంతోనే 2001లో ఏర్పాటు చేసిన కేసిఆర్ నాయకత్వంఒల రూపొందిన టిఆర్ఎసన పార్టీకి యావత్ తెలంగాణలోని వరంగల్ జిల్లా ఊతమిచ్చిందన్నారు. ప్రొఫేసర్ జయశంకర్ సార్ చూపిన మార్గంలో ఉద్యమాన్ని ముందుండి నడుపామని అప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేస్తునన నిర్బంధాలకు బయపడకుండా ఉద్యమాలను ఉద్భృతం చేస్తున్న కమంలో పుట్టిన టిఆర్ఎస్ పార్టీకి కేసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ మేదావులంతా టిఆర్ఎస్ పార్టీలో చేరామని సంగులాల్ పేర్కొన్నారు. త్వరలో రాభోవు అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏవిధంగా నైనా పోటిచేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# కమ్యూనిస్టు పార్టీకి నిర్మాణమే ఆయుదం

## -ప్రజాపోరాటాలే కమ్యూనిస్టులకు పునాది

## -ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యుడు కాటం నాగభూషణం

**నర్సంపేట, జూన్ 6, ప్రభాతవార్త**




ప్రజా ఉద్యమాలే కమ్యూనిస్టుల పునాధిని పెంచుతాయని కమ్యూనిస్టులకు నిర్మాణమే ఆయుధమని ఆ దిశలో కార్యకర్తలు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఎంసిపిఐయు పొలిట్ బ్యూరో సభ్యులు కాటం నాగభూషణం అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య) ఎంసిపిఐ(యు) సమావేశం మూడో రోజు కుసుంబ బాబురావు ఎన్‌రెడ్డి హంసారెడ్డి వస్కుల సైదమ్మ వనం సుధాకర్ అధ్యక్ష వర్గంగా కొనసాగాయి. ఈ సందర్భంగా కాటన్ నాగభూషణం మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో కమ్యూనిస్టు పార్టీ త్యాగం ఎంత చెప్పుకున్నా తక్కువేనని భూమి భుక్తి విముక్తి కోసం పోరాడింది కేవలం ఎర్రజెండా పార్టీలే అని పోరాడకుండా సాధించింది ఎక్కడా లేదని ఇది చరిత్ర చెప్పిన సత్యమన్నారు. దోపిడి పార్టీలతో మిలాకత్తైన ఏ కమ్యూనిస్టు పార్టీ మనుగడ సాధించదని అన్నారు. కమ్యూనిస్టు పార్టీలకు తాత్కాళికంగా ఎదురుదెబ్బలు తగిలిన భవిష్యత్తు అంతా ఎర్రజెండా పార్టీలదేనని అన్నారు. ప్రపంచీకరణ ప్రభావంతో విదేశీ సంస్కృతిలో యువత ప్రజలు కూరుకుపోతున్నారని వినిమయ దారి సంస్కృతి అందరిలో వ్యాపించి ఏం చేసైనా జీవితం గడపాలని తప్పుడు దోరణి పెరుగుతుందని ఆందోలన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, కేంద్ర కమిటీ సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, మట్టయ్య, వెంకన్న, తుకారానాయక్, గడ్డం నాగార్జున వంగల రాగసుధ, జిల్లాల నుంచి ప్రజలు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## నిరాశ్రయులకు ఆసరాగా నిలిచిన సబ్ రిజిష్టర్ తస్లీమా

**-సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అగ్నిప్రమాద బాధితులకు చేయూత**



**వెంకటాపూర్(రామప్ప), ప్రభాతవార్త :** అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులైన కుటుంబానికి సబ్ రిజిష్టర్ తస్లీమా మహ్మద్ ఆసరాగా నిలిచారు. వెంకటాపూర్ మండలం నారాయణపూర్ గ్రామపంచాయతీలో పరిధిలో వెంకటేశ్వర్లపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన మడికొండ రమేష్ ఇల్లు విద్యుత్ ఘాతంతో పూర్తిగా కాలిపోయి నేలమట్టం అయ్యింది. దీంతో ఆ కుటుంబం సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మిగిలారు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న తస్లీమా మంగళవారం వెళ్లి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రమాదంలో అన్ని కోల్పోవడం బాధాకరమని, వస్తురూపకంగా నష్టం జరిగినా మనుషులకు ఎలాంటి హానీ జరగకపోవడం మంచిదని, ఇలాంటి సందర్భాల్లో ధైర్యంగా ఉండాలని తస్లీమా అన్నారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందించి సహృదయాన్ని చాటుకున్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ సభ్యులు, స్థానికులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సీతక్క



**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :** ఏటూరునాగారం మండలంలోని కొండాయి గ్రామానికి చెందిన ఎంపీటీసీ మల్లెల ధనలక్ష్మి సోమవారం ఫ్రిజ్ డోరు తెరుస్తుండగా షాక్కు గురై మరణించగా వారి పార్థివదేహానికి మంగళవారం ములుగు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి సీతక్క సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కన్నాయిగూడెం మండలంలోని కంతనపెల్లి గ్రామసర్పంచ్ చింత నర్సక్క ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో.ఆర్డినేటర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు ఎం.డీఆఫ్సర్‌పాషా, చిటమట రఘు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్, దబ్బకట్ల శ్రీను, రమేష్, సాంబశివరావు, సమ్మయ్య, దుర్గం బైరు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పర్యాటనను విజయవంతం చేయాలి

**-జడ్పీవైస్‌చైర్మన్ బడే నాగజ్యోతి**



**తాడ్వాయి, ప్రభాతవార్త :** నేడు ములుగు పర్యటనకు విచ్చేస్తున్న బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పర్యటనను విజయ వంతం చేయాలని తాడ్వాయి మండల కేంద్రంలో తాడ్వాయి మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ములుగు జిల్లా జడ్పీవైస్ చైర్మన్ బడే నాగజ్యోతి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ .. రేపటి పర్యటనను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, మండల ప్రజాప్రతినిధులు, సొసైటీల డైరెక్టర్‌లు, గ్రామకమిటీల అధ్యక్షులు, మండల యూత్ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బడిబాట కార్యక్రమం



**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :** పాఠశాలల బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాలను ఆచరణలో పెట్టేవిధంగా ఏటూరునాగారం మండలం లంబాడీతండా గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పర్వతాల సతీష్ ఎక్కువ గంటలు విద్యార్థులు నమోదుకై శ్రద్ధ చూపారు ప్రభుత్వం బడులను మరింత బలోపేతం చేయడం, అడ్మిషన్‌ల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా, ముందుకు వెళ్తూ అందరికి ఆదర్శంగా నిలిచారు. జూన్ 3 నుండి 17 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది 2023 -2024 విద్యా సంవత్సరానికై విద్యార్థుల నమోదుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఏ రోజుకా రోజు షెడ్యూల్ పాఠశాలల నుండి పంపుతున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన మార్గదర్శకాలను అన్ని జిల్లా విద్యాధికారులకు పంపించామన్నారు. ఈ సారి ఎక్కువ మంది విద్యార్థులను బడిలో చేర్చాలని, చదువుకు దూరమైన పిల్లలతో స్కూల్‌లో చేర్చనున్నట్లు ఉపాధ్యాయులు పర్వతాల సతీష్ అన్నారు.

## కొత్తగూడెంలో జరిగే సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి

**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :** ఏటూరునాగారం మండలంలోని జీసీసీ గోదాం వద్ద ఈ నెల 11వ తేదీన కొత్తగూడెంలో జరిగే సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభ వాల్‌పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ .. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, కార్మిక వ్యతిరేక విధానాలను, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం వల్ల రాబోయే రోజుల్లో ఒక్క ప్రభుత్వం రంగం కూడా ఉండే అవకాశం లేదని అన్నారు. దాని వల్ల రాబోయే రోజుల్లో పేద ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే కార్మికులకు కనీస వేతనాలు అందించే పరిస్థితులు లేవన్నారు. అందుకే ఈ ప్రభుత్వాలపై అన్ని వర్గాల ప్రజలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగులు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని, అందులో భాగంగానే కొత్తగూడెంలో జరిగే సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నాసర్, బొల్లం సారయ్య, ఏఐటీయూసీ నాయకులు దానం భిక్షపతి, వెల్దండి కొమురయ్య, చింతకింది రాములు, మాటేమిటి కుమారస్వామి, వెల్దండి



రమేష్, పాపాని రమేష్, పాషికంటి శ్రీధర్, గాడిచర్ల బాబు, అక్కెనపల్లి రవి, ఏంపెల్లి ఎల్లయ్య, వావిలాల సుధాకర్, మందపెల్లి కృష్ణ, బొడ్డుల రాజు, పోగు సురేష్, పాల్గొన్నారు.

## చక్రవర్తి పల్లె మహిళా మత్స్య పారిశ్రామిక సంఘం ఎన్నిక

**అధ్యక్ష ఉపాధ్యక్షులు రెడ్డి రాజేశ్వరి, రెడ్డి రమ, కార్యదర్శిగా పులి మమత**

**ముదిరాజు మహిళలు చైతన్యవంతులు కావాలి**

**మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు సాద శంకర్**



**వెంకటాపూర్, జూన్ 6, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని చక్రవర్తిపల్లె మహాళా మత్స్య పారిశ్రామిక సంఘం కమిటీ ఎన్నిక మంగళవారం ఏకగ్రీవంగా జరిగింది. లక్ష్మీదేవిపేట మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సాద శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కమిటీ ఎన్నికలో అధ్యక్షురాలుగా రెడ్డి రాజేశ్వరి, ఉపాధ్యక్షురాలిగా రెడ్డి రమ, కార్యదర్శిగా పులి మమత, డైరెక్టర్‌లుగా రెడ్డి సమత, రెడ్డి లత, అల్లి రమ, కట్ల సబిత, రెడ్డి శృతి, రెడ్డి మమతలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ ఎంపిక కార్యక్రమంలో లక్ష్మీదేవిపేట సొసైటీ చైర్మన్ సాద శంకర్, కార్యదరి ్శ రెడ్డి సాంబయ్య, డైరెక్టర్లు రెడ్డి కిషన్, సంఘ సభ్యులు రెడ్డి మహేందర్, చిలుక రాజు, ఎర్రం సాంబయ్య, రెడ్డి రాజేందర్, రెడ్డి వెంకటేశ్, రెడ్డి రాజు తో పాటు సమారు 40 మంది ముదిరాజు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సాద శంకర్ మాట్లాడుతూ ముదిరాజు మహిళలు అన్ని రంగాల్లో చైతన్యవంతులు కావాలని సూచించారు. సామాజిక చైతన్యం కలిగి ఉండి, విద్యా, ఉద్యోగ రాజకీయ రంగాల్లో ముందుకు పోవాలని పేర్కొన్నారు. ముదిరాజు మహిళలు కులవృత్తిలో మెళకువలు నేర్చుకొని ఆర్థిక స్వావలంభన పెంపొందించుకోవాలని ఆయన తెలిపారు.

## మంత్రి కే.రామారావు పర్యటనను విజయవంతం చేయాలి

**-బీఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులురమణారెడ్డి**

**వెంకటాపూర్(రామప్ప), ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పురపాలక శాఖ మంత్రివర్యులు, కేటీఆర్ బుధవారం ములుగు జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా వెంకటాపూర్ మండల కేంద్రంలో మండలంలోని గ్రామకమిటీల గ్రామ ఇంచార్జ్‌లు సీనియర్ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, చైర్మన్‌లు పార్టీ అనుబంధ సంఘాలు అధ్యక్షులు, కార్యదర్శులతో వెంకటాపూర్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మంత్రి కేటీఆర్ జిల్లాలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించడానికి విచ్చేస్తున్న సందర్భంగా వెంకటాపూర్ మండలం నుండి అధిక సంఖ్యలో తెలంగాణ వాదులు, పార్టీ కుటుంబసభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల గ్రామకమిటీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్‌లు, సీనియర్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు మండల కమిటీ అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, గ్రామకమిటీ సభ్యులు ఉపసర్పంచ్‌లు, డైరెక్టర్‌లు, యువజన నాయకులు మండల అధికారి ప్రతినిధి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు, పార్టీ కుటుంబసభ్యులు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడి పనిచేస్తేనే ఫలితాలు సాధ్యమవుతాయి





**మహబూబాబాద్, జూన్6, ప్రభాతవార్త**

జిల్లాలో వ్యవసాయ రంగానికి ఎదురులేకుండా ఉన్నప్పటికీ అనుబంధంగా పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందితేనే పురోగతి ఉంటుందని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. మంగళవారం ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాలులో పరిశ్రమల శాఖ అధికారి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జెడ్పిచైర్మన్ ఆంగోతు బిందు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 185క్వారీలు లీజుకు నడుస్తున్నాయని 915మైక్రో యూనిట్స్ ఉన్నాయని, ఒక వెయ్యి యూనిట్స్ ఇతరత్ర నడుస్తున్నాయని తెలిపారు. కష్టపడితేనే ఉన్నతంగా రాణించగలుగుతామని కష్టపడే తత్వాన్ని ఇష్టంతో పెంపొందించుకోవాలన్నారు. జిల్లాలో 305మందికి దళితబంధు పథకాన్ని వర్తింపజేశామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాగునీటి రంగానికి ప్రాధాన్యత పెరిగిందని తద్వారా పంటల విస్తీర్ణం కూడా పెరిగిందని దిగుబడి సాదిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దూరదృష్టితో 9వసంతాలపాటు నిరంతరంగా శ్రమిస్తూ బంగారు తెలంగాణ దిశగా అన్ని రంగాల్లో అభివృద్ధిని వేగవంతం చేశారని అందులో మొట్టమొదటగా విద్యుత్‌రంగం ఉందన్నారు. యూవత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

-ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ.. యువత ఏమైపోతుందోనని బాధగా ఉందని సరైన గాడిలో పెట్టాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందన్నారు. సమన్వయ సహకారంతో పరిశ్రమలు నెలకొల్పేందుకు కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత విద్యను అభ్యసించి రాణించలేకపోతున్నారంటే అందుకు కారణం నైపుణ్యత లేకపోవడమే అన్నారు. జిల్లాలో సమర్ధవంతమైన యంత్రాంగం ఉందని తమ వంతు కూడా శక్తివంచన లేకుండా కృషిచేస్తామని శిక్షణ కార్యక్రమాల ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు.

-ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. కష్టపడందే ఏది మన దరికి రాదని శోధించి సాదించాలన్నారు. తాను నీటిపారుదల శాఖలో ఇంజనీరింగ్ అధికారిగా పనిచేసిన తర్వాత ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఉద్యోగానికి రాజినామ చేసి రాజకీయంలో అడుగుపెట్టానని అన్నారు. పట్టుదలతో కష్టపడి ఇష్టపడి ఒక గోల్‌ను నిర్ణయించుకొని అది చేరే దిశగా అడుగులు వేయాలన్నారు. ఆయా రంగాలలో ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడిలపై యువతకు అవగాహన కల్పించాలన్నారు. ఏ సంస్థ నెలకొలిపిన వినియోగదారులకు సేవలందించినప్పుడే ఎదుగుదలకు మార్గాలు సులభమవుతాయన్నారు. నిరంతరం రంగాలల్లో రాణించేందుకు తపించాలని అవే ఎదుగుదలకు సోపానాలు అవుతాయన్నారు. మన సంపద మొత్తం ఖమ్మం జిల్లాకు తరలిస్తున్నారని మన దగ్గరే ప్రభుత్వ భూమిని కేటాయించి జిల్లాలో గ్రానైట్ టెక్స్‌టైల్స్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయడానికి యువత ముందుకోస్తే వారికి అవకాశాలు కల్పించాలన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, అబ్దుల్‌కలాం వంటి మహానుభావుల అడుగుజాడల్లో నడవాలని యువతకు సూచించారు. యువత ఏ రంగంలోనైనా అడుగుపెట్టేముందు ఇష్టపడి ముందుకెళ్లాలని కష్టపడి ఆలోచన తెలివి పెట్టుబడులుగా పెడితే పురోగతి ఉంటుందన్నారు. అనంతరం పారిశ్రామిక రంగంలో అభివృద్ధి సాదించిన పలువురు పారిశ్రామికవేత్తలను శాలువాలు కప్పి మెమోంటోలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, నోడల్ అధికారి సూర్యనారాయణ, రవికుమార్, జిల్లా అధికారులు, పారిశ్రామికవేత్తలు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు అడ్డుకట్ట జిల్లా టాస్క్‌ఫోర్స్



**మహబూబాబాద్, జూన్6, ప్రభాతవార్త**

జిల్లాలో జరిగే అక్రమాలకు అడ్డుకట్టగా జిల్లా టాస్క్‌ఫోర్స్ నిలిచిందని మహబూబాబాద్ జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన టాస్క్‌ఫోర్స్ కార్యాలయాన్ని రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ.. జిల్లాలో ఎటువంటి అసాంఘిక చర్యలకు పాల్పడకుండా జిల్లా టాస్క్‌ఫోర్స్ కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. తద్వారా జిల్లాలో శాంతివాతావరణం నెలకొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, సైబర్‌సెల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్.బి ఇన్‌స్పెక్టర్ ఫనిధర్, ఆర్.ఐ నర్సయ్య, లాల్‌బాబు, టాస్క్‌ఫోర్స్ ఎస్సై రమేష్‌బాబు, సంతోష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెరువు ప్రాజెక్టుల పనులు చేయకుండానే సంబరాలు ఎలా చేస్తారు..?

**ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



శివశంకర్ ప్రాజెక్టు, ఒడిపిలవంచ ఊర చెరువుల పరిశీలన

**కాటారం, జూన్ 6, ప్రభాతవార్త :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మారుమూల మండలాల్లో భారీ వర్షాలతో గత ఏడాది గండ్లు పడిన చెరువులు ప్రాజెక్టుల పనులు చేయకుండానే ప్రాజెక్టు వద్ద సంబరాలు ఎలా చేస్తారని, దీనిని ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు సమాధానమివ్వాలని ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. మంగళవారం కాటారం మండలంలోని వీరాపూర్ శివశంకర్ ప్రాజెక్టు, ఒడిపిలవంచ ఊర చెరువులను రైతులతో కలిసి పరిశీలించారు. కాటారం, మహుత్తారం, మహదేవపూర్, పలిమెల, మల్హర్‌రావు మండలాల్లో సుమారు 16చెరువులు గండ్లు పడినప్పటికీ ఏఒక్క చెరువు గండి పనులు చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని శ్రీధర్‌బాబు ఆరోపించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో శివశంకర్ ప్రాజెక్టు చెరువుకు గండిపడి మూడు పంటలను రైతులు కోల్పోయారని రిపేరు చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించినప్పటికీ పనులు చేయలేదని శ్రీధర్‌బాబు ప్రస్తావించారు. చెరువుల పనులు పూర్తి చేయకుండానే నీటి ఉత్సవాలు చెరువుల సంబరాలు ఎలా నిర్వహిస్తారని అన్నారు. అన్నారం ప్రాజెక్టులో నీటి దినోత్సవం సంబరాలకు విచ్చేస్తున్న మంత్రులు, అధికారులు రైతులకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రులు ఈప్రాంత పర్యటనకు వస్తుండడం సంతోషమని ఈప్రాంతానికి సంబంధించిన ఎన్నో సమస్యలు ఎన్నోసార్లు ప్రస్తావించినప్పటికీ పరిష్కరించకపోవడం పట్ల శ్రీధర్‌బాబు ఆక్షేపణ వ్యక్తం చేశారు. చిన్న కాళేశ్వరం పట్ల ప్రాజెక్టు కాంగ్రెస్ హంలో పూర్తి చేయనప్పటికీ ఇప్పుడు పూర్తి చేయాలని అసెంబ్లీలో కోరడం సిఎం ఇచ్చిన హామీని తాను నెరవేర్చకపోవడం ఏమిటని శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. వర్షాకాలం ప్రారంభం ముందు 15రోజులలో యుద్ధ ప్రతాపదికన గండ్లు పడిన చెరువులు అన్నింటిని శ్రీధర్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, వైస్ ఎంపిపి చీర్ల తిరుమల-తిరుపతి రెడ్డి, సర్పంచ్‌లు వేమునూరి రమేష్ రెడ్డి, కోడి రవి కుమార్, నాయకులు రాజయ్య, చీమల వెంకటస్వామి, గడ్డం కొమురయ్య, ఆయా గ్రామాల రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడప గడపకు గన్నోజు

**ప్రభుత్వం నెరవేర్చని హామీలపై మాట్లాడుతున్న గన్నోజు**

**ప్రజా సమస్యలను పక్కన పెట్టిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**నడికూడలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి కనపడడం లేదు...**

**విమర్శలు చేసిన గన్నోజు శ్రీనివాస చారీ**



**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండల కేంద్రంలో గడప గడపకు గన్నోజు కార్యక్రమాన్ని టీడిపి పార్టీ పరకాల నియోజక వర్గ ఇంచార్జ్ గన్నోజు శ్రీనివాసచారీ చేపట్టారు.మండల కేంద్రంలో కోలాట బృందంతో ఇంటింటికీ తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చని హామీలను ప్రజలకు వివరించారు.అలాగే ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజా సమస్యలను పక్కన పెట్టి బినీమి కాం ట్రాక్టులు చూస్తూ వేలాది కోట్లు సంపాదించుకుంటున్నారని అన్నారు.ఎస్సీ,ఎసీ ,బీసీ మైనార్టీలకు జరుగుతున్న అన్యాయాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకగా మీ ఊరికి,మీ వాడకు వస్తున్నా ఒక బిసి బిడ్డగా ఒకసారి ఆశీర్వదించాలని,ఆదరించాలని మీకు సేవకుడిగా ఉంటానని కోరారు.తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని అన్నారు.నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు,ఉచిత ఎరువులు,నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి,దళిత,క్రిష్టయన్ కుటుంబాలకు మూడెకరాల భూమి,కేజి టు పిజి ఉచిత విద్య అమలు లేదు,ఫీజు రియంబర్స్‌మెంట్ బాకాయిల చెల్లింపు లేదు రైతుల ఇచ్చిన హామీలు నేరవేర్చలేదు,పేదలకు వైద్యం అందని ద్రాక్షగ ఉంది,మండల కేంద్రంలో 30 పడకల అసుపత్రి లేదు,సొంత జాగా ఉంటే ఇల్లు కట్టుకోవడానికి ఇస్తానన్న 3 లక్షలు ఎందుకు ఇస్తలేరని ప్రశ్నించారు.అంతే కాకుండా స్థానికేతరుడు ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి నియోజక వర్గాన్ని దోచుకోవడం తప్ప పరకాలలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు.నడికూడ మండల కేంద్రంలో ఏన్నో ఏండ్ల క్రిందట నిర్మించిన డ్రైనేజీలు కనపడుతున్నాయన్నారు.సీసీ రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయన్నారు.ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమీ కనపడడం లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో నడికూడ మండలం అద్యక్షుడు దయ్యాల చంద్రమౌళి,ప్రధాన కార్యదర్శి శివ,పరకాల మండల పార్టీ అద్యక్షుడు లక్కం ప్రకాశ్,ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన రవిందర్,చిదురాల రామన్న,సుంకరి దిలిప్ కుమార్,బ్రహ్మం,నడికూడ మండల నాయకులు,కార్యకర్తలు పల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసులకు ఓఆర్ఎస్‌లు పంపిణి చేసిన గందే నవీన్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

నగరంలో ఎండ తీవ్రత గణనీయంగా ఉండడంతో మండుటెండలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి ఇమ్యూనిటీ పెంచే సుమారు 300 ఒఆర్ఎస్ బాటిల్స్‌ను ట్రాఫిక్ సిఐ బాలులాల్ సమోంలో బీఆర్ఎస్ నాయకులు గందే నవీన్ ఆధ్వర్యంలో పోలీసులకు అందించి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా గందే నవీన్ మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నప్పటికీ ప్రజలకు నిస్వార్ధమైన సేవలందిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు ప్రత్యేకంగా అభినందించారు. వేసవిలో పోలీసులు ప్రజలు కూడా ఎండ సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, బోగి సురేష్, దయాసాగర్, ట్రాఫిక్ ఎస్ఐ బిల్లా శ్రవణ్, ట్రాఫిక్ కానిస్టేబుల్స్, హోమ్‌గార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.



## దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పారిశ్రామిక విజయోత్సవ కార్యక్రమం

### యువతకు ఉపాధి కోసం అహర్నిషలు శ్రమిస్తున్న మంత్రి కేటీఆర్

### దేశమే గర్వపడేలా తెలంగాణలో ఐటి రంగం అభివృద్ధి.. నన్నపునేని నరేందర్





**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాలలో భాగంగా నేడు తెలంగాణ పారిశ్రామిక విజయోత్స వ కార్యక్రమంలో భాగంగా కొత్తవాడ పద్మశాలి కమ్యూనిటీహాల్ నుండి దేశాయిపేట కేఆర్ గార్డెన్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మేయర్ గుండు సుధారాణి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడంతో పాటు ర్యాలీగా చేనేత పనిమట్లతో ప్రదర్శనగా బయలుదేరి కేఆర్ గార్డెన్స్ కు చేరుకొని అక్కడ పారిశ్రామిక విజయోత్స వ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ ప్రావీణ్య, అడీషనల్ కలెక్టర్ శ్రీవాస్తవ్, అశ్విని, స్టేట్ హెల్త్ కమిటీ డైరెక్టర్ హరి రమాదేవి, ఆర్డీవో మహేందర్, అధికారులు, మాజీ కార్పొరేటర్ యేలుగం లీలావతి సత్యనారాయణ, చేనేత సంఘం ప్రతినిధులు, కార్మిక నాయకులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్ చేనేత లబ్ధిదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన చేనేత కార్మికులకు సంక్షేమ పథకాల లాభాన్ని వేదిక ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు వచ్చిన తర్వాత పరిస్థితి మన కళ్లముందే ఉందని సీఎం కేసిఆర్ మంత్రి కేటిఆర్ నాయకత్వాన పది సంవత్స రాలలో తెలంగాణ అభివృద్ధి దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అజాంజాహి మిల్లును అమ్ముకున్నారని అందులోని నాలుగు వేల మంది కార్మికులను రోడ్డునపడ్డ ఆ కార్మికులకు నేడు కేసిఆర్ తెలంగాణ ప్రభుత్వం ద్వారా 319 మందికి స్థలాలను కేటాయించడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సంగెం మండలంలో 1200 వందల ఎకరాల్లో మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేసుకొని ఆ టెక్స్‌టైల్ పార్కులోనే వరంగల్ నుండి 10 వేల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయని సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ అందరి సహకారంతో టెక్స్‌టైల్ పార్కుకు ఉద్యోగులకు బస్సులను ఏర్పాటు చేసి ప్రభుత్వ గొప్పతనాన్ని నలుమూలలు చాటుదామన్నారు. కేటిఆర్ దేశ విదేశాల్లో పర్యటన చేసి ఎన్నో పెద్ద కంపెనీలు తెలంగాణలో నెలకోల్పారన్నారు. కేసిఆర్, కేటీఆర్ నాయకత్వాన సాధించుకున్న తెలంగాణ సర్కారును ప్రజలు ఆశీర్వదించాలని వారు కోరారు.




## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### గ్రేటర్‌లో నత్తనడక పనులపై దృష్టి సారించాలి

### నాలాల పనులపై నగరానికి పొంచి ఉన్న ముప్పు

### వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు



**వరంగల్ ప్రభాతవార్త జూన్ 6:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నత్తడకన సాగుతున్న అభివృద్ధి పనులు వేగ వంతం చేయాలని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. మంగళవారం తూర్పు బిజెపి శ్రేణులతో కలిసి వరంగల్ నూతన మున్సిపల్ కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై నాన్యతతో పాటు ఆలస్యంపై చర్చించారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి నగరంలో మున్సిపల్ కమిషనర్ లేని కారణంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను నూతనంగా నియామకమైన కమిషనర్ నగరంలో విస్తృతంగా పర్యటించి సర్వే చేపట్టాలని సూచించారు. ఈ మధ్యకాలంలో జరిగిన అకాల వర్షాలకు లోతట్టు ప్రాంతాల మురికి కాలువలు చెత్తచెదారంతో పూర్తిగా నిండిపోయి ఓవర్ ఫ్లో అవుతున్నాయని దానివల్ల బస్తీల్లో ఇళ్లల్లోకి నీళ్లు చేరి నిత్యవసర సరుకులు తడిసి దెబ్బతింటూన్నాయని అన్నారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకోని నిలిచిపోయిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, జిల్లా కార్యదర్శి ముంద్రాతి వెంకటేశ్వర్లు, నాయకులు బైరి మురళీకృష్ణ, గడల కుమార్, చింతం రాజు, అల్లి అజయ్, డివిజన్ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు



**వరంగల్ ప్రభాతవార్త జూన్ 6:** తెలంగాణ రాష్ట్ర దషాబ్ది ఉత్స వాల్లో భాగంగా శాఖపరమైన కార్యక్రమాలు 41వ డివిజన్ లోని ఉర్సు బొడ్రాయి 1 అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ శ్రీమతి రమాదేవి హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ పోశాల పద్మ హజరై మాట్లాడుతూ చెట్లు పర్యావరణాన్ని పరి రక్షించడంలో ప్రముఖ పాత్ర వహిస్తాయని, ప్రకృతిని మనం కాపాడితే అరి మనల్ని కాపాడుతుంది అని తెలిపారు. దశాబ్ది ఉత్స వాలలో అందరూ పాల్గొనాలని పిల్లలు ఆ రోగ్యంగా ఉంబాలంటూ పరిశుభ్రమైన మంచి నీరు, మంచి ఆహారము ఇస్తూ మంచి వాతావరణము వారికి కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మమత, ఆయా రంగమ్మ, ఎఎన్ఎం శారద, ఆశా కావ్య, ఏ.ఎల్.ఎం.సి కమిటీ సభ్యులు ఉమా, అరుణ, స్వప్న, మౌనిక, సింధుజ, లావణ్య, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## పరకాల నియోజక వర్గంలో పేదలకు అండగా ఉంటా : నాగుర్ల వెంకన్న

### నడికూడ మండలంలో భాదిత కుటుంబాలకు పరామర్శ



**నడికూడ,ప్రభాతవార్త:** పరకాల నియోజక వర్గంలో పేదలకు అండగా, ప్రతీ కుటుంబానికి పెద్దన్నలాగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న అన్నారు. నడికూడ మండలంలోని పలు గ్రామాల్లో భాదిత కుటుంబాలను పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన తాళ్ళ బక్కయ్య,పులిగిల్ల గ్రామానికి చెందిన తాళ్ళపల్లి విజయ్,నర్స క్కపల్లి గ్రామంలో సురావు రాములు ఇటీవల అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.పేదలకు ఎల్లవేలలా అందుబాటులో ఉంటానని ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా చేస్తానని అన్నారు.ప్రతీ ఒక్కరికి పెద్దన్నలా ఆదుకుంటానని భరోసనిచ్చారు. ఈ కార్యమంలో పులిగిల్ల గ్రామ సర్పంచ్ పాలకుర్తి సదానందం, ఫర్టిలైజర్స్, ఫెర్టిసైడ్ స మరియు సీడ్స్ అసోషియేషన్ నాయకులు అశోక్ గౌడ్,తెలంగాణ బిసి రైతు విభాగం నాయకులు వరికెల కిషన్‌రావు,నాగుర్ల యువసేనా నాయకులు లోకటి నగేష్,మోకిడి రాజు,వాంకె రాజు మరియు నడికూడ ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ బోర్డును కాపాడు కోవడానికి పోరుకు సిద్ధం కావాలి

### రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న

**మామునూర్ ప్రభాతవార్త జూన్ 6:** భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘ సమావేశం వరంగల్ జిల్లా సిటీ ఉర్సు కరీంబాద్ ఆఫీసులో వీరస్వామి, కాశిబుగ్గలో ధనంజయ అధ్యక్షణ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య్య అతిథిగా బి.ఎన్.ఆర్.కె.ఎస్ వ్యవస్తాపక రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న హాజరై మాట్లాడుతూ గత ఇరువై సంవత్స రాల క్రితం భవణనిర్మాణ రంగాల కార్మికులు సంయుక్త పోరాటాలతో సంక్షేమ బోర్డు సాధించు కున్నారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు, నిజమైన కార్మికులకు చెందకుండా, దొంగ లేబర్ కార్డు తీసుకుని అప్పనంగా దోచుకుంటున్నారని అర్హులైన వారికి చెందాలంటే దొంగ లేబర్ కార్డులు తొలగించేంత వరకు మరో ఉద్యమానికి శ్రీకారం చుట్లాలని అన్నారు. ఈ నెల జనగామ జిల్లా కేంద్రంలో రెండు రోజులు జరగబోయే బి.ఎన్.ఆర్.కె.ఎస్ రాష్ట్ర మహా సభలో సమస్యల పై అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్స వాలు జూన్ భవిష్యతు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని రాష్ట మహా సభలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాశిబుగ్గ, ఐనవోలు, ఉర్సు కరిమాబాద్, కామలపూర్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పంకెర్ల కుమారస్వామి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్, వరంగల్ జిల్లా అధ్యక్షులు చిలువేర రాజేందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మూలవీర నర్సింహులు, అజీముద్దిన్, జేరిపేతుల బిక్షపతి, చిక్కుడు రాజు, రవి, నర్ర నరేందర్ కుమారస్వామి, రమేష్ బాబు, క్రిష్ణా, అశోక్, సంపత్, కిష్టయ్య, సదానందం, సంపత్, అయిలయ్య, కతదితరుతలు పాల్గొన్నారు.



## సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ



**ఎల్కతుర్తి ప్రభాతవార్త జూన్ 6:** మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ మండల కార్యదర్శి అధ్యక్షతన సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11న కొత్తగూడెంలో జరిగే సిపిఐ భహిరంగ సభకు వేలాది మంది కార్యకర్తలు హాజరు కావాలని అన్నారు. సిపిఐ అనేక పోరాటాలు చేయడం జరిగిందనీ సింగరేణి తదితర ప్రభుత్వ రంగ పరిశ్రమలు రాజ్యాంగ లౌకిక వ్యవస్థల పరిరక్షణకై అనేక పోరాటాలు ఉద్యమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అదికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మన్, మర్రి శ్రీనివాసు, మండల సహాయ కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్ దళిత హక్కుల పోరాట జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహర్, మండల కార్యవర్గ సభ్యులు ఎం మల్లయ్య, అంబాల స్వామి, బొంత మల్లయ్య, మరిపెల్లి తిరుమల, ఇంజాలా పోశయ్య, మేకల విజయ, అంబాల సుజాత, గడ్డం సంజీవ్ కుమార్, సూరా మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణి చేసిన కార్పొరేటర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** సీఎం కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి పథకాలలో ఒకటైన సీఎం రిలీఫ్‌ఫండ్ పథకం ప్రతి పేద వాడికి ఒక వరంగా మారింది. తూర్పు శాసన సభ్యులు నన్నపునేని నరేందర్ ఆదేశాల మేరకు స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఆకుతోట తేజస్వి శిరీష్ చేతుల మీదుగా మంగళవారం 13-7 బ్లాక్ బి.కళావతికి 31500, 13-4 పి.శాంతబాయి 42000 విలువగల చెక్కులు వారికి అందించడం జరిగింది.



# సాగునీటి దినోత్సవంపై ఎమ్మెల్యే రాజయ్య సమీక్ష



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 6 ప్రభాతవార్త :** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేటి బుధవారం నిర్వహించే సాగునీటి దినోత్సవం అలాగే 8న ఊరూర చెరువుల పండగ కార్యక్రమాల నిర్వహణపై స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ప్రజాప్రతినిధులతో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో సాగునీటి దినోత్సవాన్ని గొప్పగా నిర్వహించాలని ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని ప్రతీ ఊరులో ఒక పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించాలని తెలిపారు. మిషన్ కాకతీయ ద్వారా రాష్ట్రంలో ఉన్న 46వేల చెరువులను పునరుద్ధరించడమే కాకుండా చెరువు కట్టలను మరమ్మతులు చేయడంతో 262టీఎంసీల నీటిని నిలువుచేసే సామర్థ్యాన్ని పెంచుకోవడం జరిగిందన్నారు. కావున తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 7న నియోజకవరన్గ స్థాయిలో నిర్వహించే సాగునీటి దినోత్సవం, 8న ఊరూరా నిర్వహించే చెరువుల పండుగ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని చెరువుల వద్ద ఒక పండుగ వాతావరణంలో ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. డప్పుచప్పుళ్లతో, కోలాటం, నృత్యాలతో బోనాలు, బతుకమ్మలతో మామిడి తోరణాల అలంకరణతో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా చెరువుల వద్దకు వెళ్లి చెరువుకట్టలపై కట్టమైసమ్మ తల్లికి యాట పిల్లలను బలిచ్చి అక్కడే భోజనాలు ఏర్పాటు చేసుకుని చెరువుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించుకనేందుకు గాను అధికారులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు తగిన సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖగట్టయ్య, ఎంపీటీసీ గుర్రం రాజు, మండలపార్టీ అధ్యక్షులు మాచర్ల గణేష్, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, ఎంపీవో సుధీర్‌కుమార్, ఉపసర్పంచ్ పొన్నం రంజిత్, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# చెరువుల పండుగను ఘనంగా నిర్వహించాలి : ఎంపీపీ



**జఫర్‌గడ్, జూన్ 6 ప్రభాతవార్త :** తెలంగాణ దశాబ్ది పురస్కరించుకుని గ్రామల్లోని చెరువుల వద్ద పండుగ వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8న ఊరూరా నిర్వహించే చెరువుల పండుగ కార్యక్రమాల నిర్వహణ ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మిషన్ కాకతీయ ద్వారా రాష్ట్రంలో ఉన్న 46వేల చెరువులను పునరుద్దరించడమే కాకుండా చెరువు కట్టలను మరమ్మతులు చేయడంతో 262టీఎంసీల నీటిని నిలువుచేసే సామర్థ్యాన్ని పెంచుకోవడం జరిగిందన్నారు. కావున తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 7న మండలస్థాయిలో నిర్వహించే సాగునీటి దినోత్సవం, 8న ఊరూరా నిర్వహించే చెరవుల పండుగ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా మండలంలోని అన్ని చెరువుల వద్ద ఒక పండుగ వాతావరణంలో ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలన్నారు. డప్పుచప్పుళ్లతో, కోలాటం, నృత్యాలతో బోనాలు, బతుకమ్మలతో మామిడి తోరణాల అలంకరణతో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా చెరువుల వద్దకు వెళ్లి చెరువుకట్టలపై కట్టమైసమ్మ తల్లికి యాట పిల్లలను బలిచ్చి అక్కడే భోజనాలు ఏర్పాటు చేసుకుని చెరువుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించుకనేందుకు గాను అధికారులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు తగిన సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఇందిర కుమారుని ఆర్థికసాయం



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 6 ప్రభాతవార్త :** మండలంలోని కొత్తపల్లి గ్రామానికిచెందిన రేషన్‌డీలర గోవిందు సామేల్ అనారోగ్య కారణాలతో మంగళవారం మృతిచెందారు. ఈసందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సింగపురం ఇందిర ఆదేశానుసారం ఆమె కుమారుడు ఇమ్మాన్యుయల్‌రాజు సామెల్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల కిసాన్‌సెల్ అధ్యక్షులు సింగపురం వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, మండల నాయకులు మార్క శ్రీనివాస్, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్‌చార్జి రడపాక రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఆధార్‌కేంద్రం ఆపరేటర్‌గా అవార్డు

**పాలకుర్తి, జూన్ 6 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా పాలకుర్తి మండలకేంద్రంలోని మీసేవ యజమాన్ని పొన్నాల శోభన్‌బాబుకు ఉత్తమ ఆధార్ కేంద్ర ఆపరేటర్‌గా అవార్డు అందుకున్నట్లు తెలిపారు. మంగళవారం జనగామ జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో మెరుగైన ఆధార్‌సేవలు అందించినందుకు గాను జిల్లాస్థాయిలో ఉత్తమ ఆధార్‌కేంద్ర ఆపరేటర్‌గా అవార్డు అందుకున్నారు. ఆయనకు ఈ అవార్డు రావడంపట్ల పలువురు మీ సేవ ఆపరేటర్లు, పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. మరిన్ని మంచి సేవలు అందించి అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.



## జనగామ వార్త

# అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీజీఓ సంఘం



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ కలెక్టరేట్‌లోని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్‌ను జనగామ జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అమ్జద్‌అలీ, ప్రధాన కార్యదర్శి కోర్నెలియస్, ఇతర కమిటీ సభ్యులు ఆయనను మంగళవారం మరాయదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా రోహిత్‌సింగ్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, డీటీఓ నరసింహారెడ్డి, సీపీఓ ఇస్మాయిల్, డీఎస్‌ఓ రోజారాణి, డీడబ్ల్యువో జయంతి, ఎక్సైజ్ శాఖ అధికారిణి కృష్ణప్రియ, డీఈవో రాము, ఉపాధికల్పన అధికారిణి ఉమారాణి, జీఎం ఇండస్ట్రీస్ రమేష్‌కుమార్, డీఐఈవో బైరి శ్రీనివాస్, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, చేనేత శాఖ ఏడీ చౌడేశ్వరి, జైపాల్‌రెడ్డి, డీపీఆర్వో రాజేంద్రప్రసాద్ తదితర గెజిటెడ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# 11న జరిగే సీపీఐ ప్రజాగర్జన బహిరంగసభకు తరలిరండి



**జనగామ టౌన్, జూన్ 6 ప్రభాతవార్త :** ఈనెల 11న కొత్తగూడెంలో జరుగనున్న సీపీఐ ప్రజాగర్జన బహిరంగసభకు తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే, జనగామ జిల్లా సీపీఐ కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి అన్నారు. జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం ప్రజాగర్జన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం శతకోటీశ్వర్ల దాసులుగా, రైతు కార్మికుల వ్యతిరేకిగా మారి దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలన్నీ శతకోటీశ్వర్లకు అతితక్కువ ధరలకు అమ్ముతుందని, ప్రభుత్వ రంగసంస్థలను తెగ అమ్మడం, మరోవైపు అధికార దాహంతో మతాల మధ్య చిచ్చుపెడుతు రాజకీయ పబ్బం గడుపుకుంటున్న ఈ ప్రభుత్వం తెలంగాణ విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు రాజకీయ కుట్రలతో అమలు చేయకపోవడం దారుణమన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మార్చి 25న ప్రారంభమైన ప్రజాపోరుబాట యాత్ర ఇంటింటికి సీపీఐ నినాదంతో ప్రజాసమస్యలై ప్రజలను కదిలిస్తూ పాదయాత్రల ద్వారా కార్నర్ మీటింగ్ ద్వారా బహిరంగసభలు తెలంగాణలోని 33జిల్లాల్లో బీజేపీవైఖరి, రాష్ట్రంలో హామీలు ఇచ్చి ప్రజాసమస్యలు పరిష్కరించని రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతు తక్షణమే ప్రజాసమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. రెండునెలల 15రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా జైత్రయాత్ర చేసి చివరి బహిరంగ సభ ఈనెల 11న విప్లవ పోరాట గడ్డ అయిన కొత్తగూడెం పట్టనంలో ముగింపు బహిరంగసభ ఏర్పాటు చేశారని, ఈ బహిరంగ సభకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శులు కామ్రేడ్ నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా, చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, గోరెటి వెంకన్న, వందేమాతరం శ్రీనివాస్ పాల్గొని ప్రసంగిస్తారన్నారు. లక్షలాదిమందితోజరిగే ఈ బహిరంగసభకు జనగామ జిల్లానుంచి పెద్దసంక్షలో తరలిరావాలని ప్రజలకు, కార్యకర్తలకు రాజారెడ్డి విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, ఆదిసాయన్న, మంగళంపల్లిజనార్దన్, చొప్పరి సోమయ్య, చామకూర యూకూబ్, కామెడి మల్లయ్య, మోటె శ్రీశైలం, దయనగేష్, చల్లోజు మల్లేశం, గుండెల్లిరాజు, గొలనుకొండ నాగరాజు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలి

కన్నాయిగూడెం, ప్రభాతవార్త : మండలంలోని బుట్టాయిగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు, ముప్పులపల్లి మండల పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మల్లయ్య ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. బడి పిల్లలను వారి పాఠశాలల్లో చేర్పించుకున్నారు. అతంతరం వారు మాట్లాడుతూ .. బడి ఈడు పిల్లలను పాఠశాలకు పంపాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మెరుగైన సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. బుట్టాయిగూడెం ముప్పులపల్లి బోరుగూడెం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి బడిబాట ఈడు పిల్లల వివరాలను నమోదు చేశారు. 10 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల పిల్లలు బడిలోనే ఉండాలని చదువు యొక్క ఆవశ్యకతను తల్లి దండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, నీలిమ, కే.నీలిమ, కే.నరేష్, పీ.రవి. కే.బాలరాజులు పాల్గొన్నారు.



# ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

చెన్నారావుపేట, జూన్ 6, ప్రభాతవార్త వివిధ ఉత్సవాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కాంటాలు కాక రైతులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వ యంత్రాంగం, నేతలు, ఉత్సవాల్లో కాలం గడుపుతున్నారన్నారు. రైతుల సంక్షేమమని చెబుతున్న ప్రభుత్వం రైతులకు చేసింది ఏమిలేదన్నారు. రోజుకో కార్యక్రమం చొప్పున 21 రోజుల పాటు చేపట్టే వేడుకలు కేవలం అధికార పార్టీ కోసమే తప్పా ప్రజలకు ఒరిగేది ఏమి లేదన్నారు. ఉత్సవాల పేరుతో ప్రభుత్వం ఎన్నికల ప్రచారాన్ని చేపట్టిందన్నారు. కోట్లాది రూపాయలు ప్రచార ఆర్బాట కోసమే ఖర్చు పెడుతున్నారు తప్పా సంక్షేమం పేరుతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ముఖ్యంగా నర్సంపేట నియోజకవర్గంలో రోడ్ల దుస్థితి మరి అధ్వానంగా ఉందన్నారు. ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు.



## లబ్ధిదారులకు చెక్కుల పంపిణి



చెన్నారావుపేట, జూన్ 6, ప్రభాతవార్త మండలంలోని పాపయ్యపేట గ్రామంలో లబ్దిదారులకు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెక్కులు పంపిణి చేశారు. గ్రామానికి చెందిన మరుపుల కొమురమ్మ, గుండె చిట్టెమ్మలు ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్నారు. రూ. 24వేలు, 12వేలు మంజూరి అయ్యాయి. అట్టి చెక్కులను గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్‌గౌడ్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, మొగిళి కేశవరెడ్డి, లింగాల రాంమూర్తి, వీరస్వామి, పాఠశాల యాజమాన్య కమిటి చైర్మన్ జాటోతు యాకుబ్, బానోతు దేవ్‌సింగ్, బర్ల యాకయ్య, గ్రామీణ వైద్యులు కత్తిస్వామిగౌడ్, ముత్యాల సారంగం, బుర్ర కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేతివృత్తుల వారికి లక్ష ఆర్థికసాయంకోసం దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, జూన్ 6 ప్రభాతవార్త : జనగామ జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులవృత్తులు, చేతివృత్తుల వారికి రూ.లక్ష ఆర్థికసాయం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆర్థికసాయ కోసం కుల/చేతి వృత్తుల వారు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా ఈనెల 20వ తేదీలోపు దరఖాస్తు చేయగలరని తెలిపారు. దరఖాస్తు దారులు 18నుంచి 55సంవత్సరాల లోపు వయసు కలిగి గ్రామీణ ప్రాంతాలలోవారు రూ.1.50లక్షల ఆదాయం, పట్టణ ప్రాంతాలలోపు వారు రూ.2లక్షల లోపు వార్షిక ఆదాయం కలిగిన కులవృత్తుల వారు అర్హులు అని, ఆన్‌లైన్ నందు కులధ్రువీకరణ పత్రం, ఆదాయం ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఆహారభద్రత కార్డు, పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటో, బ్యాంక్ ఖాతా పాస్‌బుక్ జతచేయాలని తెలిపారు.

## ఎంపీటీసీ ధనలక్ష్మి అంతిమయాత్రలో పాల్గొన్న ములుగు జడ్పీచైర్మన్

తాడ్వాయి, ప్రభాతవార్త : ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో కొండాయి గ్రామానికి చెందిన మల్లెల ధనలక్ష్మి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ మరణించిందన్న విషయం తెలుసుకున్న ములుగు జడ్పీచైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కుసుమ జగదీష్ మల్లెల ధనలక్ష్మి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదర్చారు. వారికి పార్టీ అండా ఉంటుందని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు మల్లెల ధనలక్ష్మీ శివయాత్రలో పాల్గొని పాడె మోసి బాదాప్తి హృదయంతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాస్ సునీల్‌కుమార్, జిల్లా కో.ఆప్షన్ సభ్యులు ఎం.డి.వాలీయాబీ సలీం, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఎంపీపీ అంతటి విజయనాగరాజు, వైస్ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, అల్లి శ్రీనివాస్, వావిరాల రాంబాబు, సోషల్ మీడియా ఇంచార్జ్ జాడి బోజారావు, కోమెర రమేష్, ఆతుకూర్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు బియ్యం సహాయం

నల్లబెల్లి, జూన్ 6, ప్రభాతవార్త మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన వైనాల పావయ్య, వైనాల బిక్షపతి ఇటీవల మృతిచెందడంతో ఆ మృతుల కుటుంబాలకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం రెండు క్వింటాళ్ల బియ్యాన్ని అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ పేర్కొన్నారు. అనంతరం మృతుల కుటుంబాలకు పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు కొలిపాక పైడి, గౌరవ అధ్యక్షుడు చిందం కుమారస్వామి, ఉపసర్పంచ్ వద్దూరి రమేష్, కోఆప్షన్ సభ్యుడు అజ్మీర శోభన్, పార్టీ ప్రధాన కార్యదర్శి పోగుల కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శ్రీపతి సుమన్, రాజేందర్, రాజేష్, రాజు, మొగిళి, హుస్సేన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి వార్త

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగాలకోసం దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, జూన్ 6 ప్రభాతవార్త : జనగామ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో కాంట్రాక్టు ప్రాతిపదికన ఉద్యోగాలకొరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి జనగామ నియంత్రణ కింద ఒక సంవత్సరంపాటు పనిచేసేందుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ , మెజిస్ట్రేట్ జనగామ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా నేషనల్ హెల్త్ మిషన్ కింద ఎస్ఎన్‌సీయు విభాగంలో ఎంసీహెచ్‌లో పనిచేయుటకు మెడికల్ ఆఫీసర్లు-04 పోస్టులు, స్టాఫ్‌నర్సు-3పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు దారుల అర్హతలు.. మెడికల్ ఆఫీసర్‌కు ఎండి(పిడియాట్రిక్) ఎంబీబీఎస్, డీసీహెచ్/ఎంబీబీఎస్ చదివి, టీస్ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. స్టాఫ్ నర్సుకోసం బీఎస్సీ నర్సింగ్/జీఎన్ఎం, టీఎస్ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు దరఖాస్తుతోపాటు తగిన అర్హతగల అన్ని సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతచేసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం జనగామలో ఈనెల 12వ తేదీ సాయంత్రం 5గంటల లోపు అందచేయాలని పేర్కొన్నారు. సరైన సర్టిఫికెట్స్, జిరాక్స్‌కాపీలను జత చేయని వారి అప్లికేషన్‌లు తిరస్కరించబడునని తెలిపారు.

## జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జిగా దామోదర్

చిల్పూర్, జూన్ 6 ప్రభాతవార్త : నియోజకవర్గ ఇన్‌చార్జిగా మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన గజ్జల దామోదర్‌ను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు అవార్ మల్లికార్జున్, రాష్ట్ర అధ్యక్షులు మాదరాజా మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈసందర్భంగా దామోదర్ మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో గ్రామాలలో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి పద్మశాలి కులస్తులను ఐకమత్యం చేస్తూ సంఘాన్ని మరింత బలోపేతానికి కృషిచేస్తానని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీలు పద్మశాలీలకు సుపరిచితస్థానం కల్పించాలని ఆయన కోరారు. తన నియామకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర జనగామ జిల్లా అధ్యక్షులు చింతకింది కృష్ణమూర్తితోపాటు బంధువులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు ప్రారంభం కానున్న బొడ్రాయి దుర్గమ్మ ఉత్సవాలు

చిల్పూర్, జూన్ 6 ప్రభాతవార్త : చిల్పూర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో 7,8,9తేదీలలో బొడ్రాయి, దుర్గాదేవి పండుగ వారోత్సవాలు ప్రారంభం కానున్నాయి. నేడు బొడ్రాయికి జలాభిషేకం, బోనాలు, దుర్గాదేవి పండుగ కార్యక్రమాలు జరుగుతాయని గ్రామ సర్పంచ్ ఏదునూరి రవీందర్ పేర్కొన్నారు. గ్రామప్రజల సాకారంతో పండుగ కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. అమ్మవారి పండుగకు అధికసంఖ్యలో రావాలని పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

పాలకుర్తి, జూన్ 6 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య ఉంటుందని పెద్దతండ (కె) సర్పంచ్ లావుడ్య శాంతమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దతండా(కె) గ్రామంలో ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె హాజరై మాట్లాడుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే ఉన్నత విద్యావంతులు అవుతారని ఆమె అన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జగన్, లావుడియా దేవాన యక్, ఉపాధ్యాయ బృందం శేషగిరిరావు, రాణి తదితరులు పాల్గొన్నారు.




జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# నేటి నుండి రేషన్ డీలర్స్ నిరసన కార్యక్రమాలు

భూపాలపల్లి, జూన్06, (ప్రభాతవార్త)

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 7 నుండి నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని భూపాలపల్లి మండల రేషన్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవు క్రిష్ణారెడ్డి వెల్లడించారు. మంగళవారం భూపాలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ వివిధ సందర్భాల్లో రేషన్ డీలర్లకు గౌరవ వేతనం అందజేస్తామని ప్రకటించి నేటి వరకు అమలు చేయలేదని అన్నారు. ఈ విషయంలో పలు మార్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి పలు సమస్యలను తీసుకుపోవటం జరిగిందన్నారు. గత నెలలో కమీషనర్‌కు సమ్మె నోటీస్ ఇవ్వగా 21 డిమాండ్లలో 20 డిమాండ్లను జూన్ 1 వరకు పరిష్కరిస్తామని రాష్ట్ర మంత్రి హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఎటువంటి హామీని నెరవేర్చలేదన్నారు. ఇందుకు నిరసనగా సమ్మె నోటీస్ ఇవ్వటం జరిగిందని, ఈనెల 7 నుండి నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వివరించారు. నాయకులు గజ్జి సమ్మయ్య, వైనాల రజిత, సిరుప లక్ష్మీనారాయణ, వంగ నర్సయ్య, రొడ్డ ఎల్లమ్మ, బైరెడ్డి లత, తిక్క మంకయ్య, పెరుమల్ల లత, భారతి, సీతారం, తదితరులు పాల్గొన్నారు.




## అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీమంత కార్యక్రమం

భూపాలపల్లి, జూన్06, (ప్రభాతవార్త)



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 23వ వార్డు కారల్‌మార్క్స్ కాలనీ అంగన్‌వాడీ సెక్టర్ 2 కేంద్రంలో మంగళవారం శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయుడు స్వర్ణలత, పూర్ణం జోష్న, దాసరి వెన్నెల, భూక్య మంజుశ్రీ, తుమ్మల నికితలకు శ్రీమంతం నిర్వహించగా వార్డు కౌన్సిలర్ మేకల రజితమల్లేష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రజిత, టీచర్లు భారతి, పద్మ, రాజమణి, కవిత, చంద్రలేఖ, సుజాత, సమత, పద్మ, స్వప్న, విజయలక్ష్మి, రమాదేవి, జ్యోతి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ర్యాంకర్‌కు బహుమతి

భూపాలపల్లి, జూన్06, (ప్రభాతవార్త)



సింగరేణి పాఠశాలలో పదవ తరగతి వార్షిక పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థి ఏనుగుల స్రవంతిని సింగరేణి యాజమాన్యం బహుమతిని ప్రధానం చేసింది. సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఏనుగుల స్రవంతిని సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణ, భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, కార్మిక సంఘాల నాయకులు బడితెల సమ్మయ్య, మోటపలుకుల రమేష్, అప్పాని శ్రీనివాస్, తొగరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

భూపాలపల్లి, జూన్06, (ప్రభాతవార్త)

తమ పిల్లల బంగారు భవిష్యత్ కోసం ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ అన్నారు. మున్సిపాలిటి పరిధిలో మంగళవారం మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జంగేడు ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. పాఠశాలలో విద్యావంతులైన ఉపాధ్యాయులు, మౌళిక వసతులు కల్పించిన ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని కోరారు. ఉపాధ్యాయులు హనీఫ్, వాణీ, విజయలక్ష్మి, హేమలత, రాజు, కవిత, వెంకటేశ్వర్లు, లింగయ్య, రమేష్, కుసుమ కృష్ణమోహన్, స్వామి, మల్హార్, శోభారాణి పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేయాలి

భూపాలపల్లి, జూన్06, (ప్రభాతవార్త)




పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో అధికారులు, సిబ్బంది పర్యావరణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ పర్యావరణం కోసం అవగాహన పెంచుకోవటానికి అవగాహన పెంచుకోవాలని, ప్లాస్టిక్ నిరోధం కోసం అందరూ సహకరించాలని సూచించారు. 1972లో ఐక్యరాజ్యసమితి మానవ పర్యావరణంపై సమావేశం నిర్వహించి పర్యావరణ పరిరక్షణ కోసం చర్యలు చేపట్టాలని సూచించటం జరిగిందన్నారు. కాలుష్య నియంత్రణ కోసం, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఉద్యోగులకు నార సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం రామలింగం, ఏజీఎం జోతి, సత్యనారాయణ, ఏరియా సర్వే ఆఫీసర్ జివిఎల్ ప్రసాద్, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, పర్సనల్ మేనేజర్ బి శివకేశవరావు, ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ బి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆత్మీయ పరామర్శ

మొగుళ్లపల్లి, జూన్06, (ప్రభాతవార్త)

మండలంలోని వర్గపల్లి, పాత ఇస్సిపేట గ్రామాలకు చెందిన దిండిగాల నారాయణ, బొచ్చు సరిత ఇటీవల మరణించగా వారి కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్‌రావు మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్‌లు కొడారి సునితరమేష్, బొచ్చు సరళశ్రీనివాస్, ఎంపిటీసీ ఎర్రబెల్లి వనితపున్నంచందర్, ఉప సర్పంచ్ స్వామి, నాయకులు లక్ష్మణ్, కమలాకర్, గాజుల మల్లయ్య, భాస్కర్, అయిలయ్య, శంకర్, సదయ్య, నరేందర్, మల్లయ్య, కాశీ పాల్గొన్నారు.



## ఇంట్లో వింత మంటలు

### భయం...భయంగా బాధిత కుటుంబం

మల్హర్ రావు, జూన్06, (ప్రభాతవార్త)



కొన్ని చోట్ల మంటలు వ్యాప్తిస్తే నీళ్లు పోసి ఆర్పేస్తాం....అంతటితో మంటలు ఆరిపోతే ఊపిరి పీల్చుకుంటాం. కాని ఓ చోట ఆర్పేస్తే మరో చోట ఇలా ఆరు రోజుల పాటు ఓ ఇంట్లో మంటలు రావటం విచిత్రం చోటు చేసుకుంది. ఈ మిస్టరీ మంటలు స్థానికులను గజగజ వణికిస్తున్నాయి. బాధితులు, స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన మంథపెల్లి పోచయ్య ఇంటి ఆవరణలో గత ఆరు రోజులుగా మంటలు చెలరేగి ఆ కుటుంబం భయాందోళనకు గురవుతున్నారు. ఈ నెల ఒకటో తేదిన తమ ఇంట్లో ఎక్కడ పడితే మంటలు వచ్చినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం అకస్మాత్తుగా ఇంట్లో ఉన్న పరుపులకు మంటలు అంటుకున్నాయి. అంతే కాకుండా వరి గడ్డి సైతం కాలిపోయింది. దీంతో ఇంటి యజమాని ఆందోళన చెందుతున్నారు. మంటలకు గల కారణాలపై ఆందోళన చెందుతున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మల్హర్ రావు, జూన్06, (ప్రభాతవార్త)

మండలంలోని 33 కేవి తాడిచర్ల ఫీడర్ మరమ్మతులు చేపడుతున్న క్రమంలో మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని మండల విద్యుత్ ఏఈ సంపత్‌కుమార్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## పంట పోలాలకు అంటుకున్న మంటలు

కాటారం, జూన్06, (ప్రభాతవార్త)

కాటారం మండలంలోని శంకరంపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు పంట పోలాలలోని పశుగ్రాసంకు నిప్పు అంటుకొని భారీ మంటలు చెలరేగాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ అంగజాల అశోక్‌కుమార్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా మంటలను ఆర్పివేయటం జరిగింది.



# కొనుగోలు కేంద్రంలో ఎక్కడి ధాన్యం అక్కడే

## -కల్లాల వద్దకు ఎర్రజెండా

*మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త*

రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం గ్రామాలల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలల్లో విక్రయాలు జరుపుకోవాలని ధాన్యాన్ని తీసుకెళ్తె సుమారు నెలరోజులైనా కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడి ధాన్యం అక్కడే కొన్నగోలుచేయకుండా నిల్వ ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం సిపిఐ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని మల్యాల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద వినూత్న రీతిలో సీపీఐ నేతలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సుమారు నెలరోజులు దాటుతున్నప్పటికీ ఇప్పటివరకు ధాన్యాన్ని తరలించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దీంతో రైతులు నష్టపోతున్నారన్నారు. లారీలు కొరత పేరుతో రైతులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ధాన్యాన్ని లారీలల్లో తరలించే క్రమంలో చార్జీల పేరుతో వసూలు చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ధాన్యాన్ని తరలించి రైతులను ఆదుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.అజయ్, మండల కార్యదర్శి తండసందీప్, నాయకులు పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మేక వీరన్న, బానోత్ లింగ్యానాయక్, మాలోతు రవీందర్, మంద శంకర్, శ్యాంప్రసాద్, వంకాయలపాటి చిరంజీవి, రమేష్, పెద్దలింగ తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-I పరీక్షలకు పటిష్టమైన ఏర్పాట్లు

*మహబూబాబాద్, జూన్6, ప్రభాతవార్త*

గ్రూప్-1 పరీక్షలకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పి శరత్‌చంద్రపవార్‌తో కలిసి గ్రూప్‌వన్ పరీక్ష ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 11న తేదీన గ్రూప్-1 పరీక్షకు 4046మంది పరీక్షలు రాస్తున్నారని అందుకు జిల్లాలో 13కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల నిర్వహణ పూర్తి బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్‌లదేనని తెలియజేశారు. పరీక్షా కేంద్రానికి ముందు చీఫ్ సూపరింటెండెంట్ రూములో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు నిర్వహించే పరీక్షకు 15నిమిషాల ముందుగానే చేరుకోవాలన్నారు. పరీక్ష నిర్వహణ సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయించాలని పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాలకు ఇతరులకు ప్రవేశం లేదన్నారు. పరీక్షలు వ్రాసేవారు బూట్లు వేసుకొని రాకూడదని, సెల్‌ఫోన్ అనుమతి లేదన్నారు. అధికారులు పరీక్షలు వ్రాసే విద్యార్థులకు త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్యశిబిరాల ఏర్పాటు, మరుగుదొడ్ల సౌకర్యం వంటివి కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఎఎస్పి చెన్నయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ప్రజాగర్జన సభను జయప్రదం చేయాలి

*కురవి, జూన్6, ప్రభాతవార్త*

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికై ఈ నెల 11న తలపెట్టిన కొత్తగూడెం ప్రజాగర్జన సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. కేంద్రప్రభుత్వం విభజన హామీలైన బయ్యారంలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేయకుండా, సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాల హామిని నెరవేర్చకుండా నల్లధనాన్ని వెనక్కి తీసుకరాకుండా ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్రప్రభుత్వం రుణమాఫీ చేయకుండా, డబుల్‌బెడ్‌రూం ఇవ్వకుండా, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వకుండా, పోడురైతుల సమస్య పరిష్కరించకుండా ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టే పాలకవర్గాలకు బుద్ధిచెప్పడానికి, ప్రజలను చైతన్యవంతుల్ని చేయడానికై తలపెట్టిన ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్‌గౌడ్, మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, బుడమ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# అనుమతుల్లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్6, ప్రభాతవార్త*



ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతుల్లేని విద్యాసంస్థలపై చర్యలు చేపట్టి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి సూపరింటెండెంట్ ప్రణీత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఇంకా విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కాలేజిలు, స్కూల్స్‌పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే విద్యార్థుల నుండి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పాఠశాలలు నడుపకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాదావత్ రాంబాబు, రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

*మహబూబాబాద్, జూన్6, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులవృత్తిదారులకు సహకార సమాఖ్య హైదరాబాద్ ద్వారా రూ.లక్ష రుణాల కొరకు ఆన్‌లైన్ ద్వారా టిఎస్ఒబిఎంఎంఎస్‌బిసి.సిజిజి.జిఒవి.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అభివృద్ధి అధికారి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతం వారికి రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంతం వారికి రూ.2లక్షల వరకు ఆదాయం కలవారు అర్హులన్నారు. దరఖాస్తు చేసుకునేవారు ఆధార్‌కార్డు, ఆహార భద్రతకార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, బ్యాంక్ ఖాతా వివరాలు, ఫొటోలు అవసరం. దరఖాస్తు చేసుకోవడానికి 20.06.2023 చివరి తేది అని తెలిపారు.

# మహిళా రెజ్లర్లకు న్యాయం చేయండి

*గార్ల, జూన్6 ప్రభాతవార్త:*

ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ చేతిలో లైంగిక వేధింపులకు గురైన మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. న్యాయం చేయాలని కోరుతు మంగళవారం మండల కమిటి ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూసెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. దేశం తరుపున క్రీడలలో ఆడుతున్న రెజ్లర్లకు ప్రోత్సహించి సహకరించాల్సిన బాధ్యత కలిగిన ఎంపి లైంగిక వేధింపులకు పాల్పడటం హేయమైన చర్య అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలపై దాడులు, లైంగిక వేధింపులు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. మహిళ రక్షణ చట్టాలను పటిష్టంగా అమలు చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయని విమర్శించారు. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎంపిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు అంబటి వీరస్వామి, బండ్ల అప్పిరెడ్డి, మౌలానా మేస్త్రీ, రేకంశ్రీను, జడశ్రీనివాస్, పంచాయితీ సిబ్బంది నరేష్, రాజు, కోటయ్య, భిక్షం, అంజయ్య, శ్యాం, ఎల్లయ్య, తదితరులున్నారు.

# పార్టీ సాహిత్య పుస్తకాలు అందజేత

*గార్ల, జూన్6 ప్రభాతవార్త:*

మండల కేంద్రానికి చెందిన బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి ప్రముఖులు గోదా నరేందర్ జైన్ స్వంతంగా కమ్యూనిస్టు పార్టీ సాహిత్య పుస్తకాలను మంగళవారం మండల కేంద్రంలో సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్‌కు అందించారు. నిరంతరం అధ్యయనం చేయడం పోరాటాలు సాగించడమే కమ్యూనిస్టుల కర్తవ్యం అని ఈసందర్భంగా ఆయన కొనియాడారు. కారల్‌మార్క్స్ జీవితచరిత్ర, మంచి కమ్యూనిస్టుగా ఎలా ఎదగి ఉండాలని, కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం తదితర పుస్తకాలను యూటిఎఫ్ మాజీ నాయకులు గట్టు అనంత రాములు అందజేశారు. పెద్దలు మోడెం కొమరయ్య, తదితరులు ఆకార్యక్రమంలో వారి వెంట ఉన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



*మరిపెడ, జూన్6, ప్రభాతవార్త*

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తూ లేబర్‌కార్డు కలిగి ఉన్న ప్రతి కార్మికుడికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సిఎస్ హెల్త్‌కేర్ జిల్లా ఇంచార్జ్ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని స్థానిక సీతారాంపురం హైస్కూల్ ఆవరణలో సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న అధ్యక్షతన హెల్త్‌క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు తప్పనిసరిగా లేబర్‌కార్డు తీసుకోవాలని తీసుకున్న వారికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వచ్చేయేడాదికార్డులో ఉన్న కుటుంబ సభ్యులందరు ఆరోగ్య పరీక్ష సేవలుఉచితంగా పొందవచ్చన్నారు. పరీక్ష నిర్వహించిన అనంతరం అత్యవసరం అయితే ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య, కోఆర్డినేటర్ ప్రేమ్‌కుమార్, క్యాంపు కోఆర్డినేటర్ ఉపేందర్, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి



*మరిపెడ, జూన్6, ప్రభాతవార్త*

జిల్లాలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు జీవో నెంబర్ 58కింద పట్టాలు ఇవ్వాలని సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం నందిపాటి వెంకన్న అధ్యక్షతన జరిగిన మండలస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణరాష్ట్రంలో 70ఎకరాలలో లక్షల మంది పేదలు గుడిసెలు వేసుకున్నారని దీనిలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ వెనుకభాగంలో మూడు దఫాలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని వారందరికి ప్రభుత్వ జీవో కింద పట్టాలు ఇవ్వాలన్నారు. 465సర్వే నెంబర్‌లలో వందల ఎకరాల ప్రభుత్వ మిగులుభూమి ఉందని సిపియం ఆధ్వర్యంలో భూపోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. అకాల వర్షాలతో పంటనష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ.10వేల చొప్పున నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందని, రానున్న కాలంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య, సిపియం మండల కార్యదర్శి దుండి వీరన్న, బాణాల రాజయ్య, కందల రమేష్, అల్లి శ్రీనివాస్‌రెడ్డి, తూము మల్లయ్య, పుల్లూరు దేవయ్య, అనంతచారి, ఉప్పలయ్య, రాజశేఖర్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న బొడ్రాయి ఉత్సవం

*కురవి, జూన్6, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని బొడ్రాయి పునప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా మంగళవారం యాగశాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహాలకు రాగి పాత్రలతో కార్య నిర్వహకులు బుక్క స్వాతివీరన్న దంపతులతోపాటు సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహారావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్, ఆలయ మాజీ చైర్మన్ సామిశెట్టి శ్రీనివాస్‌లు నీటిపోశారు. మండలకేంద్రంలోని ప్రతి ఇంటి నుండి ఇంటి ఆడపడుచులు వచ్చి నీళ్లు పోయడం జరిగింది.

## యువకుడు విద్యుత్‌షాక్‌తో మృతి

నెల్లికుదురు, జూన్ 6, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన యువకుడు ప్రమాధవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....మండల కేంద్రానికి చెందిన తోట యశ్వంత్ (18) మంగళవారం ఉదయం తనవ్యవసాయ క్షేత్రంలో ఉన్న వరిగడ్డిని ట్రాక్టర్‌లో మెలుగుకుని ఇంటికి వచ్చేందుకు సిద్ధం అవుతున్న క్రమంలో అక్కడే ఉన్న ఇనుప గొర్రుకూడ ట్రాక్టర్‌లో వేసుకుని వచ్చేందుకు ట్రాక్టర్‌పైకి ఇనుపగొర్రును ఎక్కిస్తున్నక్రమంలో కొద్దిగా కిందికి ఉన్న 11కేవి విద్యుత్‌లైన్ విద్యుత్‌షాక్‌కు గురైనందున హుటాహుటినా అస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయంపై మృతుని తండ్రి తోట ముత్తయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## తహాశీల్దార్‌కు డీలర్ల వినతి పత్రం : డీలర్ల సంఘం

నెల్లికుదురు, జూన్ 6, ప్రభాతవార్త



డీలర్ల న్యాయమైన హక్కులకోసం రేషన్ డీలర్లసంఘం రాష్ట్ర జేఏసి కార్యచరణ మేరకు మండలంలోని డీలర్లు నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నట్లు స్థానిక తహాశీల్దార్ యోగేశ్వర్‌రావు వినతి పత్రం అందించినట్లు మండల డీలర్ల సంఘం అధ్యక్షులు బానోతు రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు గంగిడి ఎల్లారెడ్డితో కలిసి మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమంలో డీలర్లుగా తాము రోడ్డునెక్కామన్నారు. తెలంగాణ వస్తే బతుకులు మారుతాయనుకున్న నేపద్యంలో గత 9సంవత్సరాలుగా ప్రభుత్వానికి వివిద రకాల ఉద్యమాలు,వినతి పత్రాల ద్వార డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు.ఈ క్రమంలో గత 22న సివిల్‌సప్లై మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన జేసితో సమావేశం ఏర్పాటు చేసి జూన్ 1వరకు మీ న్యాయమైన డిమాండ్లకు తగిన జిఓ విడుదల చేస్తామని హామీ ఇచ్చినప్పటికి జూన్ 6 అవుతున్నప్పటికి ఏమాత్రం జిఓలు రాకపోవడంతో సమ్మెకు సిద్దం అయ్యామన్నారు.తమ న్యాయమైన డిమాండ్ల సాధనలో వినియోగదారులు సహకరించాలని కోరారు.

**తొర్రూరులో**

తొర్రూరు రూరల్ : రాష్టంలో పెరుకపోయిన రేషన్‌డీలర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంఘం అధ్యక్షుడు సోమిరెడ్డి కోరారు. మంగళవారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహాశీల్దారుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అతి తక్కువ కమీషన్‌తో రేషన్‌షాప్‌లు నడిపిస్తున్నామని వచ్చే కమీషన్‌తో కుటుంబాలు పోషించుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర రేషన్‌డీలర్లసంఘం జెఎసి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా రేషన్‌షాపులు బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రేషన్‌డీలర్‌లకు అధికారులు, ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఏడెల్లి రామచంద్రు, కోశాధికారి ఎలేంద్ర, మండలపరిధిలోని ఆయా గ్రామాల రేషన్‌డీలర్లు పాల్గొన్నారు.

## క్వారీలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

ఇనుగుర్తి, జూన్ 6, ప్రభాతవార్త

మండలంలోని మీఠ్యాతండ గ్రామపంచాతీ శివారులోని మహాలక్ష్మి క్వారీలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న ఓవ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నెల్లికుదురు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...ఇనుగుర్తి గ్రామానికి చెందిన డ్రైవర్ పసునూరి శ్రీను (40) ప్రతిరోజు మాదిరిగానే క్వారీలో పనిచేస్తున్న క్రమంలో క్వారీ ర్యాంప్‌లోకి దిగుతున్న తరుణంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి తలకు తీవ్రమైన గాయాలు కావడంతో వరంగల్ ఎంజిఎం అసుపత్రికి తరలించిగా చికిత్స పొందుతు మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి వెంకటయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా కేంద్ర మాజీ మంత్రి జన్మధిన వేడుక

నెల్లికుదురు, జూన్ 6, ప్రభాతవార్త



మండల కేంద్రంలో కేంద్ర మాజీ మంత్రి పొరిక బలరాం నాయక్ జన్మధిన వేడుక మంగళవారం మండల కేంద్రంలో మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రేస్ పార్టీ శ్రేణులతో కలసి కేక్‌ను కట్‌చేసి,మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నాడు తెలంగాణ ప్రత్యేక రాష్టం ఏర్పాటు కావడంలో కాంగ్రేస్ పార్టీ అధినేత్రి సోనియమ్మచే ప్రత్యేక తెలంగాణ రాష్టం ఏర్పాటుకు ఒప్పించి,మెప్పించి తెలంగాణ ఏర్పాటులో కీలక నేతగా ఉన్న కేంద్ర మాజీ మంత్రి పొరిక బలరాం నాయక్ జన్మధిన వేడుకను నిర్వహించుకోవడం గర్వకారణంగా ఉందన్నారు.భవిష్యత్‌లో ప్రజల మన్ననలతో ముందుకు సాగి పార్టీకి,తెలంగాణకు సేవలందించాలని విశ్వసిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుల రత్నపురం యాకయ్య,మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్, ఓబిసి మండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్, వార్డు సభ్యులు బత్తిని మలయ్య,నాయకులు ఆకుల కొంరెల్లీ,సట్ల యాకయ్య, బూర్గుల రజిని,భూతరాజు శ్రీను, కె శంకర్, గుగులోతు కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విచిత్ర దొంగతనాలు

### ఆందోళన చెందుతున్న రైతులు

నెల్లికుదురు, జూన్ 6, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పులికుంట చెరువు కింద రైతుల వ్యవసాయ బావుల విద్యుత్ మోటర్లకు ఉన్న కేబుల్‌కట్‌చేసి దొంగతనాలు జరుగుతున్న ఏ రైతు విచిత్రమైన ఊహించని దొంగతనాలు చోటుచేసుకున్నాయి. వివరాల్లోకి వెళితే సంబందిత రైతులు పలువురు మాట్లాడుతూ....దొంగతనాలు అంటే మోటర్లు ఎత్తుకెళ్ళడం,స్టాటర్లు ఎత్తుకెళ్ళడం, ఫీజులు లాక్కొని పొవడం చూశామని,కానీ చెరువు కింద దాదాపు 10మందికి పైగా రైతులకు సంబందించిన బొర్లలోకి వెళ్ళె విద్యుత్ వైరును స్టాటర్ డబ్బాలలోకి ఫీజులకు బిగించే కాఫర్‌వైర్‌ను కట్‌చేసి దొంగతనాలకు పాల్పడిన సంఘటన జరుగగా మంగళవారం ఓ రైతు తన విద్యుత్ మోటర్‌ను చూసుకుని తామొక్కరిదే దొంగతనానికి గురైందనని,పరిశీలిస్తున్న క్రమంలో చెరువుకింద ఉన్న అనేక మంది రైతుల విద్యుత్‌వైర్‌ను కట్‌చేసుకుని వైరును దొంగిలించిన విషయంల అలస్యంగా వెలుగులోకి రాగ, ఊరు పక్కనే ఉన్న మోటర్ల వద్దనే దొంగతనాలు జరుగుతుంటే అడవిలో ఉన్న విద్యుత్‌మోటర్ల పరిస్థితి ఏమిటని రైతులు అందోళన చెందుతున్నారు.ఇంతమంది రైతులను మోసం చేస్తు దొంగతనాలు చేస్తున్న విచిత్ర దొంగలను పోలీసులు గుర్తించి శిక్షించాలని రైతులు కోరుతున్నారు.

## తహాశీల్దార్ కార్యాలయం ముందు రైతులు అందోళన

నర్సింహులపేట, జూన్ 6,ప్రభాతవార్త

మండలంలోని ఎర్రచెక్క తండాకు చెందిన గిరిజన రైతులు తహాశీల్దార్ కార్యాలయం ముందు రైతులు పెట్రోల్ బాటిల్‌తో అందోళన చేపట్టిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బాదితుడు జాటోతు సూక్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....తనకు భూమి సర్వే నెంబర్ 180లో 2ఎకరాల 1 గుంటలు ఉండి కాస్తులో ఉన్నప్పటికి,అధికారలు ఇది ప్రభుత్వ భూమి అని ఈ భూమిని తండావాసులకు పట్టాలు చేసి ఇస్తామని అనడంతో తాము మనస్తాపం చెందుతున్నామన్నారు. ఎన్నో సంవత్పరాలుగా ఈ భూమిని దున్నుకుని బతుకుతున్నామని అధికారులు ఇలా అంటే ఏమి చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమి తనకు దక్కెంతవరకు ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు.



# తొర్రూరు వార్త

## తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

తొర్రూరు రూరల్, జూన్ 6, ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్టంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని మాజి టిపిసిసి సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం డివిజన్‌కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కర్ణాటక ఎన్నికల తర్వాత నిర్మల్‌లో జరిగిన సభలో కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో వేయాలని కేసీఆర్ విమర్శలుచేయడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ మాటలు విని ముఖ్యమంత్రిని చేస్తే 9ఏళ్లు సిఎంగా ఉండి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా లక్షల కోట్లు దండుకున్నాడని విమర్శించారు. పాలకుర్తిలో మంత్రిగా ఎర్రబెల్లి కొనసాగుతున్నప్పటికీ అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని, ఓటమి భయంతోనే నియోజకవర్గంలో టీవిల ద్వారా ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తొర్రూరు పట్టణంలో నిర్మించిన మోడల్‌మార్కెట్‌లో ఎంతమంది లబ్ధి పొందారో తెలుపాలన్నారు. రైతువేధికలు రైతులకు ఎక్కడ ఉపయోగపడుతున్నాయని ప్రశ్నించారు. మంజూరైన అభివృద్ధి పనులను దగ్గరి బందువులకు టెండర్‌లు ఇస్తూ మంత్రి కమీషన్‌లు దండుకుంటున్నాడని ఆరోపించారు. మంత్రి అండతో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ఇష్టానుసారంగా వెంచర్లు వేస్తున్నారని అన్నారు. దశాబ్ధి ఉత్సవాల పేరుతో లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని వాపోయారు. కేసీఆర్ పాలనపై విసుగుచచెందిన ప్రజలు కాంగ్రెస్‌వైపు మొగ్గుచూపుతున్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కోటగిరి సుదర్శన్, నలమాస సమ్మయ్య, ఒబిసి మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు బచ్చలి లక్ష్మణ్, ఎస్టిసెల్ మండల అధ్యక్షుడు ధరావత్ దేవెందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాను జయప్రదం చేయండి

తొర్రూరు రూరల్, జూన్6, ప్రభాతవార్త

తెలంగాణలో గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఈ నెల 12న మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా తలపెట్టిన ధర్నాలో గ్రామపంచాయతీ సిబ్బంది పెద్ద ఎత్తున హాజరుకావాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం పిఆర్సి నివేదిక ప్రకారం జీవోనెంబర్ 60లో కనీస వేతనాన్ని చెల్లించాలన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంఘాల ఆధ్వర్యంలో జేఎసి ఏర్పడి దశలవారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని దీనికి నిరసనగా కమీషనరేట్‌లో జూన్ 5న సమ్మె నోటిసు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బంది ఐక్యమై తమ డిమాండ్‌ల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడియా బీకు, గుండాల సోమనర్సయ్య, ధర్మారపు శ్రీను, మంగ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



# పారిశ్రామిక రంగ అభివృద్ధి ఎక్కడ జరిగింది



**బెల్లయ్యనాయక్**

**గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త**

రా ష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పరిశ్రమల దినోత్సవం జరిపే ముందు తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణాలో వచ్చిన పరిశ్రమలు ఏమిటో బిఆర్ఎస్ పాలకులు స్పష్టం చేయాలని ఎఐసిసి ఆదివాసీ వైస్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. గూడూరులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వరాష్ట్రం ఏర్పాటు తర్వాత తెలంగాణలో పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందిందని పాలకులు ప్రచారం చేసుకుంటున్నారని, ఈ సందర్భంగా మౌలికంగా కొన్ని ప్రశ్నలు ఈ ప్రభుత్వం ముందు ఉంచదలచుకున్నామన్నారు. విభజన చట్టంలో బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని పార్లమెంటులో చట్టం చేసినప్పటికీ దానిని ఇప్పటి వరకు ఎందుకు ఏర్పాటు చేయించలేకపోయారన్నారు. జిల్లాలో వేలాదిమందికి ఉపాధి కల్పించే ఈ ఫ్యాక్టరీని తేవడంలో ఎందుకు విఫలమయ్యారో తెలుపాలన్నారు. ఉక్కు ఫా ్యక్టరీ ఏర్పాటుకు కేంద్రం ముందుకు రాకపోతే సింగరేణి ద్వారా ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన మంత్రి కెటిఆర్ ఏమేరకు అందులో సఫలీకృతులయ్యారో స్పష్టం చేయాలన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫా ్యక్టరీ ఏర్పాటులో కూడా విఫలమయ్యారన్నారు. ఈ తొమ్మిదేళ్ల కాలంలో మహబూబాబాద్ జిల్లాలో ఒక్క చిన్న పరి శ్రమను కూడా స్థాపించలేకపోయారన్నారు. ఇది స్థానిక అధికారపార్టీ నేతల చేతకానితనం కాదా అని ప్రశ్నించారు. ఈరోజు హైదరాబాద్ ప్రాంతంలో ఉన్న ఐటి పరి శ్రమల్లో ఒక్కటి కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాలేదన్నారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలో ఉన్న పరి శ్రమలన్నీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వచ్చినవేనన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఐటి పార్క్‌ను మంజూరు చేస్తే ఇప్పటి ప్రధాని మోడీ దానిని గుజరాత్ రాష్ట్రానికి తరలించుకుపోతుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం ఆపలేకపోయిందన్నారు. స్వరాష్ట్రంలో ఉద్యోగాలొస్తాయన్న ఆశపడ్డ యువతకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కొలువులు కరవైన పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో 36వేల కోట్ల పెట్టుబడులతో 4.20 లక్షల మందికి ఉద్యోగాలొచ్చే పరి శ్రమలను తెస్తామని చెపుతున్న కెటిఆర్ వీటిల్లో తెలంగాణ బిడ్డలకు ఎవరికైనా ఉదో ్యగం లభించే అవకాశం ఉందా చెప్పాలన్నారు. జాతీయ, అంతర్జా తీయ స్థాయిలో ఉద్యోగాలకు పోటీ పడే పరిస్థితి ఉన్న క్రమంలో స్థానిక విద్యావంతులకే ఉదో ్యగాలివ్వాలన్న నిబంధనలు ఏమైనా పెట్టారా స్పష్టం చేయాలన్నారు. ఇలాంటి చర్యలు లేనప్పుడు వెనుకబడ్డ ప్రాంతంగా చెప్పుకుంటున్న తెలంగాణా బిడ్డలకు ప్రైవేటు కార్పోరేట్ రంగాల్లో ఉద్యోగాలెలా వస్తాయని ప్రశ్నించారు. పార్శిశ్రామిక రంగంలో లోపభూయిష్ట విధానాలను అవలంబిస్తున్న పాలకులు ఉత్సవాల పేరుతో రాష్ట్ర ప్రజలను మరోమారు మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ సొమ్ముతో ఓట్లు దండుకునే తంతుకు తెరలేపారన్నారు. కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే యూత్ డిక్లరేషన్‌కు కట్టుబడి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ గూడూరు బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామిలతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గూడూరులో మాజీ మంత్రి బలరాంనాయక్ జన్మదినవేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తల చప్పట్ల మధ్య బెల్లయ్యనాయక్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## వికలాంగులను ప్రభుత్వం ఆదుకోవాలి కూల్చిన చోటే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలి

### -ఎం ఎస్పీ, ఎంఆర్పిఎస్ డిమాండ్



**కొత్తగూడ, జూన్ 6, ప్రభాతవార్త**

కొత్తగూడ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణం లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు మహాజన సోషలిస్టు పార్టీ కొత్తగూడ మండల్ ఇన్చార్జ్ మిడతపల్లి యాకయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ఉండబడే ప్రభుత్వ భూమిలో వికలాంగులు గుడిసెలు వేసుకొని, రెండు సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. గుడ్డివారు, మూగవారు, చెవిటివారు, కాళ్లు, రెక్కలు సరిగ్గా లేనివారు అని చూడకుండా రెవిన్యూ పోలీస్ మున్సిపల్ ప్రభుత్వ అధికారులు మంగళవారం తెల్లవారు జామున వికలాంగులు ప్రభుత్వ భూమిలో గుడిసెలను తొలగించి వికలాంగులను చూడకుండా చిత్రహింసలకు గురి చేశారని అన్నారు. ఈ యొక్క అక్రమ కూల్చివేతను ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ తీవ్రంగా ఖండిస్తుందని, ప్రభుత్వం చెప్పినట్లుగానే 58 జీవో ప్రకారం ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని ఉంటున్న పేద ప్రజలకు భూమి ఇస్తామని ప్రభుత్వ హామీ ఇచ్చింది తుంగలో తొక్కి అధికారులతో వికలాంగులు వేసుకున్న గుడిసెలను కూల్చడం సరికాదని అరెస్టు చేసిన వికలాంగుల నాయకులను మరియు ఎంఎస్పీ ఎమ్మార్పీఎస్ నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఆయన అన్నారు. గుడిసెలు కూల్చిన చోటే ప్రభుత్వము వికలాంగులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించాలని ఆయన అన్నారు. లేని పక్షంలో శ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గంగారం మండల ఇన్చార్జ్ సాగర్ మాదిగ, కొత్తగూడ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు కేదాస్ ప్రసాద్, బాల శంకర్ మాదిగ, చిరంజీవి యాకయ్య, ప్రసాద్, సమ్మయ్య, శ్రీను, విక్రం తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలతో పడకేసిన పనులు



**గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త**

రాష్ట్రంలో నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల వల్ల ప్రభుత్వ పాలన పడకేసిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్, గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షుడు గుగులోతు రాంబాబులు ఆరోపించారు. గూడూరులో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉత్సవాల పేరుతో అధికారపార్టీ నాయకులు, అధికారులు ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఈ తంతులో అధికారులు తలమునకలై ఉండడంతో ప్రజల పనులను పట్టించుకునే వారు లేకుండా పోయారన్నారు. ఉత్సవాలు జరుగుతున్న తీరు దశాబ్ది ఉత్సవాల లాగా కాకుండా బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం లాగా ఉందన్నారు. ఈ పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలు పట్టి పీడిస్తున్నాయని, వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టకుండా ఉత్సవాల పేరతో సంబురాలు జరుపుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో మేర్గు మల్లయ్యగౌడ్, బత్తుల లక్ష్మణ్, రాసమల్ల వెంకటేశ్వర్లు, యాకయ్య పాల్గొన్నారు.

## సురక్షబీమా యోజన ద్వారా లబ్దిపొందాలి



**గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం యూనియన్ బ్యాంక్ ద్వారా అందిస్తున్న సురక్ష యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గూడూరు యూనియన్‌బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్ కోరారు. మండలంలోని చిన్నఎల్లాపురం శివారు హాముతండా గ్రామంలో నాలుగు మాసాల క్రితం పిడుగుపాటుకు చెట్టు కూలి మీద పడి మృతి చెందిన ధరంసోత్ శంకర్‌కు ఈ పథకం కింద మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును మంగళవారం అతని కుటుంబ సభ్యులకు మేనేజర్ అందజేసారు. కేవలం రూ.20ల ప్రీమియంతో సురక్షబీమా యోజనను ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలని, ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబానికి రూ.2లక్షల బీమా వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అధికారి మయూర్‌డాటే, సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణి



**గంగారం, జూన్ 6, ప్రభాతవార్త**

మండలంలోని పూను గొండ్ల, కోమట్లగూడెం, దుబ్బగూడెం గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన సిఎంఆర్‌ఎఫ్ ఆర్థిక సహాయ చెక్కులను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, సీనియర్ నాయకుడు ఈసం సమ్మయ్యలు మంగళవారం పంపిణి చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు జెడ్పీ చైర్మన్ జగదీశ్వర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో 5గురికి సిఎంఆర్‌ఎఫ్ కింద రూ.1.20 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గొగ్గెల సుగుణలక్ష్మయ్య, ఇస్లావత్ బాలకృష్ణ, ఈసం కాంతారావు, ఉపసర్పంచ్ సతీష్, బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## ములుగులో 8 నుండి 10 వరకు ఫిష్ ఫుడ్ ఫెస్టివల్

**ములుగు, జూన్ 6, ప్రభాతవార్త :**

మృగశిర కార్తె పర్వదినం పురస్కరించుకొని ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ఈ నెల 8వ తేదీ నుండి 10 తేదీ వరకు జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య తెలిపారు. ములుగు కలెక్టర్ చాంబర్‌లో ఫిషరీస్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి ఆధ్వర్యంలో మంగళవారం ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ గోడ పత్రిక ఆవిష్కరించారు. అన్ని రకాల పోషక విలువలు కలిగిన చేపలను ప్రజలు ఆహారంగా తీసుకోవాలని ఆయన సూచించారు. 8వ తేదీన జరుగనున్న ఊరు ఊర చెరువుల పండుగలో మత్స్యకారులందరూ పెద్ద సంఖ్యలో వలలు మరియు సాంప్రదాయ చేపల బుట్టిలతో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, ఐటిడిఏ పీసా కో-ఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ రమేష్, ములుగు మత్స్యశాఖ సంఘం ప్రసిడెంట్ సాదు రఘు, చల్వాయి మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షులు పులిగుజ్జు వెంకన్న, లక్ష్మీదేవిపేట మత్సశాఖ సహకార సంఘం చైర్మన్ సాద శంకర్ మరియు జిల్లాలోని మత్స్య సహకారం సంఘాల అధ్యక్షులు మరియు మత్స్యశాఖ సిబ్బంది ఎన్. మౌనిక, బి. కృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా గొల్లగూడెం వాసుల పూజలు



**గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త**

పట్టణంలోని గొల్లగూడెం ప్రాంతంలో నూతనంగా నిరి ్మంచిన బీరన్న ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 8న విగ్రహాల ప్రతిష్ట వేడుక ఉండగా అందుకుగాను ముందస్తు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. యాగశాల ప్రవేశంతో పాటు గోపూజ, పంచగవ్యప్రాసన, అంకురార్పణ, కలశస్థాపన, షోడశ స్థంభ పూజలు, సర్వతోభద్ర మండలం ఆవాహన, యోగినీ క్షేత్రపాలక భైరవ ఏకాదశ పంచమూర్తులు. పంచశక్తుల ఆవాహన, నవగ్రహ పూజలు, అగ్ని ప్రతిష్ట వేడుక నిర్వహించారు. హోమాలు, ప్రతే ్యక పూజలు నిర్వహించి మంగళవారం రాత్రి దేవతల విగ్రహాలకు జలాధివాసం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటి ప్రతినిధులు, యాదవ కుల పెద్దలు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రగతిలో జనగామ జిల్లా బ్రాండ్‌గా నిలపాలి



### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

పరిశ్రమల స్థాపనకు జనగామ జిల్లా అనుకూలమైన ప్రదేశమని, పారిశ్రామిక ప్రగతిలో జనగామ జిల్లాబ్రాండ్‌గా నిలపాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా మంగళవారం తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ అధ్యక్షతన భ్రమరాంబ గార్డెన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా పారిశ్రామిక ప్రగతి ఉత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత దేశ విదేశాల నుంచి పరిశ్రమల స్థాపనకు రాష్ట్రానికి వస్తున్నారని అన్నారు. అటు ఐటీ పరిశ్రమకు కేంద్రంగా హైదరాబాద్ ఉందని అన్నారు. ఎక్కడైనా కనీస మౌలిక వసతుల కల్పన అనుమతులు లభిస్తే అక్కడ వానయపారం అభివృద్ధి చెందుతుందన్నారు. జనగామ జిల్లాలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన ప్రదేశం అన్నారు. ఇక్కడి నుంచి అటు హైదరాబాద్ ఇటు వరంగల్ అతిపెద్ద నగరాలు ఉండడం వలన జనగామకు అనుకూలమైన వసతులు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఏ పరిశ్రమ అయినా అటు చేనేతరంగం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు వారు ఉత్పత్తి చేస్తున్న రంగంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఒక బ్రాండ్‌ను క్రియేట్ చేయాలని పరిశ్రమ యజమానులకు చేతివృత్తిదారులకు కలెక్టర్ సూచించారు. తద్వారా జిల్లాపేరు దేశ వ్యాప్తంగా నిలుస్తుందన్నారు. జిల్లాలో అన్ని పరిశ్రమలను ప్రోత్సహించడంతోపాటు నూతన పరిశ్రమలకు



అనుమతులు మంజూరు చేయడం సిద్దంగా ఉన్నామని అన్నారు. అలాగే జిల్లాలో మల్బరీ ఉత్పత్తికి రైతులు దృష్టిపెట్టాలని సూచించారు. కొడకండ్లలో మినీ టెక్స్‌టైల్ పార్కు ప్రారంభ దిశగా అడుగులు వేస్తుందని అప్పుడు జనగామ జిల్లా మరింత అభివృద్ధి పథంలో దూసుకపోతుందని అన్నారు. అంతకుముందు పరిశ్రమల, చేనేత శాఖ పవర్‌పాయింట్‌ను తిలకించారు. ఆ శాఖపై అభివృద్ధి చెందిన అంశాలను సంబంధిత అధికారులు నివేదిక సమర్పించారు. అనంతరం సభా ప్రాంగణంలో చేనేత జౌళీశాఖ, విజయ డైరీ, గ్రానైట్, పరిశ్రమ ప్రదర్శనలను తిలకించి మగ్గంపై నూలుపోశారు. అనంతరం నేతన్నకు చేయూత పథకం, చెక్‌ల పంపిణీ చేసి నేతలకు బీమా పాలసీ బాండ్లను అందించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రమేష్, చేనేత శాఖ ఏడీ చౌడేశ్వరి, ఎంపీపీ కళింగరాజు, స్థానిక కార్పోరేటర్లు డీపీవో వినోద్‌కుమార్, సంబంధిత విభాగాల అధికారులు వివిధ పారిశ్రామిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

## మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన స్మార్ట్ సిటీ డైరెక్టర్

### డైరెక్టర్‌తో మేయర్, కమిషనర్ పనుల పురోగతిపై చర్చ

**ప్రభాతవార్త-పోచమ్మమైదాన్**

నగరంలో స్మార్ట్ సిటీ మిషన్ క్రింద కొనసాగుతున్న పనుల పరిశీలన నిమిత్తము వరంగల్ మహా నగర పర్యటనకు వచ్చిన కేంద్ర పట్టణ,గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంచాలకులు రోహిత్ కక్కర్ మంగళవారం నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషాలను జీడబ్ల్యూఎస్ ఎంసీ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు నగరంలో స్మార్ట్ మిషన్ క్రింద కొనసాగుతున్న పనుల ప్రగతిపై చర్చించారు.కొన్ని పనులు పూర్తి అయ్యాయని,మరికొన్ని అభివృద్ధి పనులు వివిధ పురోగతి దశలలో ఉన్నాయని,అన్ని అభివృద్ధి పనులు సెప్టెంబర్ చివరి వరకు పూర్తయ్యేలా చూడాలని వారు డైరెక్టర్‌ను కోరారు.ఈ సమావేశంలో ఎస్‌ఈలు ప్రవీణ్ చంద్ర, కృష్ణా రావు, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, స్మార్ట్ సిటీ పిఎంఈ ఆనంద్ వోలెటి, డీఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నన్ను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటా

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**పాలకుర్తి, జూన్ 6 ప్రభాతవార్త :**

పాలకుర్తి నియోజకవర్గం నుంచి మూడు పర్యాయాలుగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని బమ్మెర, పలుగుబోడుతండా, ఎర్రకుంట తండా, దుబ్బతండా, పెద్దతండా, ఎన్‌టీఆర్ నగర్, రాఘవాపూరం గ్రామాలకు కలిసి మండలకేంద్రంలోని మాంగళ్య ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఓటమి ఎరుగను, ఎమ్మెల్యేగా, ఎంపీగా ఏడుసార్లు గెలిచాను, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ తరువాత ఎక్కువసార్లు గెలిచింది నేనే అని కేసీఆర్ దయ, మీ అండదండలతో మంత్రి అయ్యానన్నారు. అన్నివిధాలుగా పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉంటానని, ప్రజలు సీఎం కేసీఆర్‌కు, నాకు అండగా నిలవాలని ఆయన అన్నారు. ఎవరెవరో వస్తారని.. ఏవేవో మాట్లాడుతారని, వారు ఇప్పుడు వచ్చి చేసిందేమీ లేదని, చేసేది కూడా లేదని అలాంటి వారిని ఉరికిచ్చికొట్టాలన్నారు. కల్లబొల్లి కబుర్లు చెప్పే కాంగ్రెస్ బోగస్ మాటలు చెప్పే బీజేపీలను నమ్మవద్దని ఆయన అన్నారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ సీఎం కావడంతో అద్భుతంగా అభివృద్ధి జరుగుతున్నదని అన్నిరంగాల్లో ముందున్నది మేనిఫెస్టోలో చెప్పినవి కూడా అమలు చేశారు. దీంతో కేసీఆర్ వల్ల రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, రాష్ట్రంలో అభివృద్ధిలో పాలకుర్తి



నియోజకవర్గం ముందున్నదని, నియోజకవర్గానికి నేను ఏనాడు చెడ్డపేరు తేలేదన్నారు. పాలకుర్తి నియోజకవరన్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో గ్రామంలో కోట్లాది రూపాయల మేర నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. రైతుబంధు, 24గంటల కరెంట్, ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్ తదితర పథకాలు కొనసాగి మరింత అభివృద్ధి చెందాలంటే సీఎంకేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పి.నవీన్‌కుమార్, మార్కెటింగ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, మండల పార్టీ కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, వైస్ ఎంపీపీ శారద శంకరయ్య, పెద్దతండ(బి)సర్పంచ్ జరుపుల మోజీబాలునాయక్, ఎంపీటీసీ చత్రునాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విచిత్ర దొంగతనాలు

### ఆందోళన చెందుతున్న రైతులు

**నెల్లికుదురు, జూన్ 6, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పులికుంట చెరువు కింద రైతుల వ్యవసాయ బావుల విద్యుత్ మోటర్లకు ఉన్న కేబుల్‌కట్‌చేసి దొంగతనాలు జరుగుతున్న ఏ రైతు విచిత్రమైన ఊహించని దొంగతనాలు చోటుచేసుకున్నాయి. వివరాల్లోకి వెళితే సంబందిత రైతులు పలువురు మాట్లాడుతూ....దొంగతనాలు అంటే మోటర్లు ఎత్తుకెళ్ళడం,స్టాటర్లు ఎత్తుకెళ్ళడం, ఫీజులు లాక్కొని పొవడం చూశామని,కానీ చెరువు కింద దాదాపు 10మందికి పైగా రైతులకు సంబందించిన బొర్లలోకి వెళ్ళి విద్యుత్ వైరును స్టాటర్ డబ్బాలలోకి ఫీజులకు బిగించే కాఫర్‌వైర్‌ను కట్‌చేసి దొంగతనాలకు పాల్పడిన సంఘటన జరుగగా మంగళవారం ఓ రైతు తన విద్యుత్ మోటర్‌ను చూసుకుని తామొక్కరిదే దొంగతనానికి గుర్రైందనని,పరిశీలిస్తున్న క్రమంలో చెరువుకింద ఉన్న అనేక మంది రైతుల విద్యుత్‌వైర్‌ను కట్‌చేసుకుని వైరును దొంగిలించిన విషయంల అలస్యంగా వెలుగులోకి రాగ, ఊరు పక్కనే ఉన్న మోటర్ల వద్దనే దొంగతనాలు జరుగుతుంటే అడవిలో ఉన్న విద్యుత్‌మోటర్ల పరిస్థితి ఏమిటని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇంతమంది రైతులను మోసం చేస్తు దొంగతనాలు చేస్తున్న విచిత్ర దొంగలను పోలీసులు గుర్తించి శిక్షించాలని రైతులు కోరుతున్నారు.



